# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 12

గురువారం, 02 జనవరి, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## నేడు సుప్రీంలో విచారణకు ఒవైసీ పిటిషన్!

### ప్రార్థనా స్థలాల చట్టం అమలు కోరుతూ వ్యాజ్యం



న్యూఢిల్లీ : ప్రార్థనా స్థలాల (ప్రత్యేక నిబంధనల) చట్టం, 1991 అమలు కోరుతూ మజ్లిస్ అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ.. సుప్రీం కోర్టులో దాఖలు చేసిన పిటిషన్ గురువారం విచారణకు రానుంది. ఈ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని కేంద్రాన్ని ఆదేశించాలని ఒవైసీ తన పిటిషన్‌లో కోరారు. హిందూ పక్షం వ్యాజ్యాలపై పలు మసీదుల సర్వేకు కోర్టులు ఆదేశించిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. ఈ అంశంలో విచారణ పెండింగ్‌లో ఉన్న పిటిషన్లతో ఒవైసీ వ్యాజ్యాన్ని కూడా కలిపే అవకాశం ఉంది. 1947 ఆగస్టు 15 నాటికి దేశవ్యాప్తంగా ఉన్న ప్రార్థనా స్థలాల మత స్వభావాన్ని మార్చడానికి వీల్లేకుండా 1991లో అప్పటి కాంగ్రెస్ సర్కారు ఈ చట్టాన్ని రూపొందించింది.

# సీఎం రేవంత్ నూతన సంవత్సర కానుక మెట్రో విస్తరణ ఫేజ్2బీ

**మేడ్చల్, శామీర్‌పేటలకు రెండు కారిడార్లుగా పొడిగించాలని నిర్ణయం**

**3 నెలల్లో డీపీఆర్‌లు సిద్ధం చేయడంతో పాటు..**

**ఎంపీ ఈటల సూచనలు తీసుకోవాలని సీఎం ఆదేశం**

**వివరాలు వెల్లడించిన హెచ్‌ఏఎంఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి**

**హైదరాబాద్ సిటీబ్యూరో, జనవరి 1:** హైదరాబాద్ ఉత్తరభాగం వాసుల మెట్రో రైల్ కల నెరవేరబోతోంది. నూతన సంవత్సర కానుకగా సీఎం రేవంత్ రెడ్డి మరో రెండు మెట్రో కారిడార్లకు డీపీఆర్‌ల తయారీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ప్యారడైజ్ మేడ్చల్ - 23 కిలోమీటర్లు, జేబీఎస్‌శామీర్ పేట్ 22 కిలోమీటర్లకు వెంటనే డీపీఆర్‌లను సిద్ధంచేసి మెట్రో రైల్ ఫేజ్-2 'బి' భాగంగా కేంద్ర ప్రభుత్వ అనుమతికి పంపించాల్సిందిగా హెచ్‌ఏఎంఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డిని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. తనతో, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శి దానకిషోర్‌తో ఈ రెండు కారిడార్లకు డీపీఆర్ తయారీ విషయంలో ముఖ్యమంత్రి బుధవారం చర్చించి కీలకమైన నిర్ణయం తీసుకున్నట్లు ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్ మెట్రో ప్రస్తుతం రెడ్, బ్లూ, గ్రీన్ కారిడార్లలో 69 కిలోమీటర్లలో సేవలు అందిస్తుంది. ఇటీవల మరో ఆరు కారిడార్ల నిర్మాణం కోసం డీపీఆర్‌లను సిద్ధంచేసి రాష్ట్ర ప్రభు త్వ ఆమోదంతో కేంద్రానికి పంపించింది. కాగా బుధవారం సీఎం రేవంత్ రెడ్డి సూచించిన రెండు కారిడార్లు.. ప్యారడైజ్ మెట్రో స్టేషన్ నుంచి తాడ్‌బండ్, బోయినపల్లి, సుచిత్ర సర్కి ల్, కొంపల్లి, గుండ్లపోచంపల్లి, కండ్లకోయ, ఓఆర్ఆర్ ఎగ్జిట్ మీదుగా మేడ్చల్‌కు 23 కిలోమీటర్ల కారిడార్ ఉండనుంది. జేబీఎస్ మెట్రో స్టేషన్ నుంచి విక్రంపురి, కారా?నా, తిరుమలగిరి, లోతుకుంట, ఆల్వాల్, బొల్లారం, హకింపేట్, తూంకుంట, ఓఆర్ఆర్ ఎగ్జిట్ మీదుగా శామీర్‌పేట్‌కు 22 కిలోమీటర్ల పొడవునా మరో కారిడార్‌ను విస్తరించాలని మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి సీఎంకు వివరించారు. గత మల్కాజిగిరి ఎంపీగా ఈ ప్రాంతంలోని ట్రాఫిక్ సమస్యలు, ఈ కారిడార్‌ల రూట్ మ్యాప్‌పై తనకు మంచి అవగాహన ఉన్నట్టు సీఎం చెప్పినట్టుగా పేర్కొన్నారు. అయినా కూడా రూట్ మ్యాప్ విషయంలో ప్రస్తుత మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌కు వివరించి సూచనలు, సలహాలు తీసుకోవలసిందిగా సీఎం ఆదేశించినట్టుగా మెట్రో ఎండీ వివరించారు.

**3 నెలల్లో డీపీఆర్ సిద్ధం చేయాలి**

హైదరాబాద్ నార్త్ సిటీకి మెట్రో విస్తరణ డీపీఆర్‌ల తయారీని 3 నెల ల్లో పూర్తి చేసి రాష్ట్ర ప్రభుత్వ అనుమ తి తీసుకోవాలని సీఎం సూచించారు. మెట్రో ఫేజ్-2 'ఏ' భాగం లాగే 'బీ' భాగాన్ని కూడా కేంద్ర-, రాష్ట్ర ప్రభుత్వా ల జాయింట్ వెంచర్ ప్రాజెక్టుగా రూపొందించాలని సీఎం ఆదేశించారు. ఈ ప్రతిపాదనలను కేంద్ర ప్రభు త్వ అనుమతికి



పంపించాలని ముఖ్యమం త్రి ఆదేశించారని, ఈ మేరకు వెంటనే డీపీఆర్, ఇతర అనుబంధ డాక్యుమెంట్‌ల తయారీ చేపడుతున్నట్టు హెచ్‌ఏ ఎంఎల్ ఎండీ ఎన్వీఎస్ రెడ్డి తెలిపారు.

# ఫార్ములా ఈ.. లొట్టపీసు కేసు



**ఈ-రేస్ మొట్టమొదటి అవినీతి లేని కేసు**

**సీఎం రేవంత్‌రెడ్డి బలవంతంగా కేసు పెట్టించారు..**

**బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్**

**తెలంగాణ భవన్‌లో మీడియా ఇష్టాగోష్ఠిలో వ్యాఖ్యలు**

**హైదరాబాద్, జనవరి 1:** 'ఫార్ములా ఈరేస్ కేసు లొట్టపీసు కేసు. అవినీతి నిరోధక శాఖ నమోదు చేసిన మొట్టమొదటి అవినీతి లేని కేసు. ఏడాది నుంచి సీఎం రేవంత్‌రెడ్డి వ్యక్తిగతంగా ఫాలోఅప్ చేస్తూ, బలవంతంగా నాపై కేసు పెట్టించారు' బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అని ఆరోపించారు. ఏసీబీ కేసు, ఈడీ నోటీసులను న్యాయం పరంగా ఎదుర్కొంటానని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో బుధవారం నిర్వహించిన ఇష్టాగోష్ఠిలో మీడియా అడిగిన ప్రశ్న లకు బదులిచ్చారు. తనకు ఇప్పటికే ఈడీ నోటీసులు ఇచ్చిందని, వాటిపై తాము న్యాయపోరాటం చేస్తున్నా మన్నారు. హైకోర్టు ఎలాంటి తీర్పు ఇస్తుందో వేచి చూడాల్సి ఉందన్నారు. హైకోర్టు న్యాయమూర్తి అడిగిన ప్రశ్నలకు ఏజీ దగ్గర సమాధానాలే లేవని ఎద్దేవా చేశారు. ఏదో ఒక రకంగా తనను జైలుకు పంపాలని రాష్ట్రప్రభుత్వం చూస్తోందని ఆరోపిం చారు. ఈతూ నాడు మున్సిపల్ శాఖ మంత్రిగా తాను అనుమతులు ఇచ్చానని స్పష్టం చేశారు. బీఆం ⌐ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్ గూటికి చేరిన ఎమ్మెల్యేల అంశాన్ని మీడియా ప్రశ్నించగా.. 'ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై మేం సుప్రీంకోర్టుకు వెళ్తాం' అని సమా ధానమిచ్చారు. రాష్ట్రంలో నెలకొన్న పరిస్థితులను చూస్తుంటే ఎప్పుడైనా ఉప ఎన్నికలు రావొచ్చని జోస్యం చెప్పారు. వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు పెంచకుండా రాష్ట్రప్రభుత్వం మోసం చేస్తున్నదని మండిపడ్డారు. రైతు భరోసా అందకపోవడంతో రైతుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్నదన్నారు. బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్‌కు ప్రజల మధ్యకు ఎప్పుడు రావాలో తెలుసునన్నారు. ఆ విషయాన్ని కాంగ్రెస్ నేతలు పదే పదే చెప్పాల్సిన అవసరం లేదని మండిపడ్డారు. ఏప్రిల్ 27న బీఆర్‌ఎస్ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తామని, దీనిలో భాగంగానే భారీ బహిరంగసభ నిర్వహిస్తామని వెల్లడించారు. ఈ ఏడాది తొలి ఆరు నెలల్లోనే పార్టీ సభ్యత్వ కార్యక్ర మాన్ని నిర్వహిస్తామన్నారు. గ్రామ స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు పార్టీ కమిటీలను నియమి స్తామన్నారు. రీజినల్ రింగ్ రోడ్డు ప్రాజెక్ట్‌లో రూ. 12 వేల కోట్ల కుంభకోణం జరగబోతుందన్నారు. రాజధానిలోని ఖాజాగూడ భూములపై కన్నేసిన ప్రభుత్వ పెద్దలు పేదలను రోడ్డుపాలు చేశారని ధ్వజమెత్తారు. సీఎం రేవంత్ రూ. 1.38 లక్షల కోట్లు అప్పులు చేసి ఢిల్లీ పెద్దలకు మూటలు పంపుతున్నారని ఆరోపించారు. ప్రభుత్వంతో ఎఫ్‌డీసీ చైర్మన్ దిల్ రాజు - మిగతా 2వ పేజీలో


# 500 పాయింట్లు ఊదేశారు.. 900 కోట్లు తాగేశారు

**మద్యం అమ్మకాల్లో కొత్త ఏడాది జోష్**

**డ్రంకెన్ డ్రైవ్‌లో బీఏసీ కౌంట్ 500**

**దాటిన కేసులు 9.. గరిష్ఠంగా 550 కౌంట్**

**చివరి రెండ్రోజుల్లో 900 కోట్ల విక్రయాలు!**



**హైదరాబాద్/సిటీ, జనవరి 1:** రాష్ట్రవ్యాప్తంగా కొత్త ఏడాది సంబరాలకు మద్యం భారీగా కొనుగోలు చేసేశారు. మద్యం ప్రియులు రికార్డు స్థాయిలో కొనుగోళ్లు చేశారు. డిసెంబరు నెల చివరి 9 రోజుల్లో మద్యం అమ్మకాలు గణనీ యంగా పెరిగాయి. 9 రోజుల్లోనే రూ. 2166 కోట్ల మద్యం విక్రయాలు జరిగాయి. అంటే మం దుబాబులు ఎంతలా 'స్టాగేశారో' అర్థం చేసుకో వచ్చు! వందలాది ఫాంహౌసలు, హెూటళ్లు, బార్లు, రెస్టారెంట్లు, పబ్‌లు, క్లబ్‌ల్లో నూతన సంవత్సర వేడుకలు జరిగాయి. యువత మద్యం మత్తులో ఉర్రూతలూగారు. మందు, విందుతో కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు. రాష్ట్రవ్యాప్తంగా డిసెంబరు నెల చివరి 9 రోజుల్లో రూ. 2166 కోట్ల మద్యం విక్రయాలు జరగ్గా.. ఒక్క గ్రేటర్ హైదరాబాద్‌లోనే రూ. 757.2 కోట్ల విక్రయాలు జరిగినట్లు ఎక్సైజ్ అధికారుల గణాంకాలు చెబుతున్నాయి. ఇక డిసెంబరులో రాష్ట్రంలో తలసరి మద్యం వినియోగం రూ. 1250గా నమోదైంది. అంటే రాష్ట్ర జనాభా దాదాపు 4 కోట్లు ఉంటే.. ఒక్క నెలలో రూ. 5 వేల కోట్ల మద్యం విక్రయాలు జరిగాయి. మద్యం విక్రయాల్లో ఇదో కొత్త రికార్డు అని ప్రభుత్వ వర్గాలు పేర్కొంటున్నాయి. ఎక్సైజ్ అధికారవర్గాలు తెలిపిన అంచనా గణాంకాల ప్రకారం డిసెంబరు 31 వరకు ఎక్సైజ్ శాఖ రూ. 3600 కోట్ల విలువైన మద్యాన్ని దుకాణాలకు విక్రయించింది. గరిష్ఠ విక్రయ ధర (ఎంఆర్‌పీ)పై ప్రభుత్వం 20 శాతం తక్కువకు లైసెన్స్ షాపులకు సరఫరా చేస్తుంది. వారి కమిషన్‌ను లెక్కిస్తే రూ. 720 కోట్లు అవుతుంది. అంటే డిసెంబరులో మొత్తం మద్యం విక్రయాలు రూ. 4320 కోట్లు జరిగాయి. కొత్త సంవత్సరం వేడుకల్లో సహజంగానే ఏటా ఇతర రాష్ట్రాల నుంచి మద్యం అక్రమ రవాణా జరుగుతుంది. అలాగే రాష్ట్రంలోని మద్యం తయారీ కేంద్రాల నుంచి ప్రభుత్వ అనుమతుల్లేకుండా మద్యం బయటికి వస్తోందన్న ఆరోపణలు వస్తున్నాయి. అక్రమ మద్యం, ఐదు జిల్లాల పరిధిలో గుడుంబా విక్రయాలు కలిపితే రూ. 500 కోట్లకు పైనే ఉంటుంది. ఈ లెక్కన రాష్ట్ర ప్రజలు గత నెలలో మద్యపానం కోసం చేసిన ఖర్చు దాదాపు రూ. 5 వేల కోట్లవుతుంది. ఇందులో డిసెంబరు 30, 31 తేదీల్లో మద్యం విక్రయాల వాటా దాదాపు రూ. 900-1000 కోట్ల వరకు ఉంటుందని అంచనా.

**అడుగడుగునా డ్రంకెన్ డ్రైవ్ తనిఖీలు**

కొత్త సంవత్సర వేడుకల్లో ఎలాంటి అపశృతులు, రోడ్డు ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు పోలీసులు పకడ్బందీ చర్యలు తీసుకున్నారు. మద్యం అనుమతులు ఉన్న ఈవెంట్ల నిర్వాహకులు మద్యం సేవించిన వారి కోసం ప్రత్యేకంగా డ్రైవర్లను ఏర్పాటు చేసుకోవాలని షరతులు విధించారు. ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నా, హెచ్చరికలు చేసినా మందు బాబులు మాత్రం తగ్గేదే లేదంటూ - మిగతా 2వ పేజీలో

# రైతు భరోసాలో కోతలు, వడపోతలు

**ఇందుకోసమే ఏడాది కాలంగా జాప్యం**

**మళ్లీ కొత్తగా దరఖాస్తు చేయించే ప్రయత్నం**

**ఏ ఒక్కరైతుకు అన్యాయం జరిగినా ఊరుకోం**

**రెడ్‌జోన్‌కు సమీపంలో తెలంగాణ పోలీస్ వ్యవస్థ**

**సీఎం రేవంత్‌రెడ్డే ఇందుకు కారణం: హరీశ్**



**సంగారెడ్డి, జనవరి 1:** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన రైతు భరోసాలో కోతలు, వడపోతలు తప్ప ప్రత్యేకత ఏమీ లేదని మాజీ మంత్రి, బీఆర్‌ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ఆరోపించారు. వ్యవసాయానికి ఇచ్చే పెట్టుబడి సాయంలో అనేక రకాలుగా కోతలు పెట్టడానికి సీఎం రేవంత్‌రెడ్డి ఏడాది కాలంగా కసరత్తు చేస్తున్నారని అన్నారు. బుధవారం సంగారెడ్డి జిల్లా కేంద్రంలో హరీశ్ రావు విలేకరులతో మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో రైతుబంధు కింద 11 విడతల్లో రూ. 73 వేల కోట్లను రైతుల ఖాతాల్లో జమ చేశామని గుర్తు చేశారు. గడిచిన వానాకాలం, ప్రస్తుత యాసంగికి సంబంధించి ఎకరాకు రూ. 15 వేలు వెంటనే రైతుల ఖాతాల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు. రైతు భరోసాకు మళ్లీ కొత్తగా దరఖాస్తులు చేసేలా ప్రయత్నాలు ఆరంభించారని, మరింత జాప్యం చేయడానికే ఈ ఎత్తుగడ అని ఆరోపించారు. రాళ్లు, రప్పలున్న భూములకు రైతు భరోసా డబ్బులు ఇవ్వబోమని అంటే దళిత, గిరిజన రైతులు సాగుచేసే పోడు, ఇతర భూముల్లో రాళ్లు, రప్పలు ఉండవా? అని ప్రశ్నించారు. బడా పారిశ్రామికవేత్తలు, వ్యాపారులకు రూ.వేల కోట్లు మాఫీ చేసి.. రైతులకు మాత్రం పెట్టుబడి సాయంలో కోతలు విధించడం ఎంతవరకు సమంజసమన్నారు. ఏ ఒక్క రైతుకు అన్యాయం జరిగినా చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. ఇక ఎకరం లోపు ఉన్న వారందరినీ వ్యవసాయ కూలీలుగానే పరిగణించి ఏటా రూ. 12 వేల చొప్పున నగదు ఇవ్వాలని అన్నారు. రూ. 2 లక్షల పైబడిన రుణం ఉన్న రైతులకు మాఫీ ఎప్పుడు చేస్తారో తేదీ ప్రకటించాలని డిమాండ్ చేశారు. గత పదేళ్ల బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రీన్‌జోన్‌లో ఉన్న తెలంగాణ పోలీస్ వ్యవస్థ పనితీరు ప్రస్తుతం ఎల్లోజోన్‌లో ఉందని, రెడ్‌జోన్‌కు చేరువైందని హరీశ్‌రావు పేర్కొన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు రావాలంటే నేషనల్ క్రైం బ్యూరోలోని - మిగతా 2వ పేజీలో

# 16 మంది టీచర్లపై వేటు

**హైదరాబాద్, జనవరి1:** యాదాద్రి భువనగిరి జిల్లాలో దీర్ఘకాలికంగా విధులకు డుమ్మా కొడుతున్న 16 మంది టీచర్లపై వేటు పడింది. వారిని సర్వీస్ నుంచి తొలగిస్తూ విద్యాశాఖ నిర్ణయం తీసుకుంది. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలోని పలు పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులు పాఠశాలకు రాకుండానే అన్ని సదుపాయాలు పొందుతున్నారు. స్కూల్ అసిస్టెంట్ గీతారాణి, ఎస్జీటీలు విజయలక్ష్మి, శ్రీనివాస్ రెడ్డి, ఉమారాణి, ప్రభాకర్ రెడ్డి, అబ్దుల్ హమీద్, స్వప్న, మాధవి, నవీన్ కుమార్, ఎం.ఉమాదేవి, క్రాంతి కిరణ్, జె.ఉమాదేవి, నర్సింహారావు, శైలజ, భాగ్యలక్ష్మి, కిరణ్‌కుమారి 2005 నుంచి 2022 వరకు అనధికారికంగా విధులకు గైర్హాజరయ్యారు. ఈ విషయం విద్యాశాఖ దృష్టికి వెళ్లడంతో.. దీర్ఘకాలికంగా విధులకు గైర్హాజరవ్వడంపై వివరణ ఇవ్వాలని సదరు ఉపాధ్యాయులను నోటీసులు ఇచ్చింది. అయినప్పటికీ స్పందించలేదు. దీంతో విద్యాశాఖ అధికారులు గెజిట్ నోటిఫికేషన్ ఇచ్చి 16 మంది ఉపాధ్యాయులను సర్వీసు నుంచి తొలగించారు. ఈ విషయాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా డీఈవో సత్యనారాయణ తెలిపారు. యాదాద్రి జిల్లాలో 16 మంది ప్రభుత్వ టీచర్లను విధుల్లో నుంచి తొలగించారు. వీరు దీర్ఘకాలికంగా విధులకు గైర్హాజరు కావడంతో డీఈవో ఇటీవల నోటీసులిచ్చారు. అయినప్పటికీ స్పందించకపోవడంతో సర్వీస్ నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

# పార్టీ క్యాలెండర్ ఆవిష్కరించిన కేటీఆర్



**హైదరాబాద్, జనవరి1:** తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీకి సంబంధించిన 2025 క్యాలెండర్‌ను వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేటీఆర్‌కు బీఆర్ఎస్ శ్రేణులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ చేత కేటీఆర్ కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో శాసనమండలిలో ప్రతిపక్ష నేత ఎమ్మెల్సీ మధుసూదనాచారి, ఎంపీ సురేశ్ రెడ్డి, మాజీ మంత్రులు సత్యవతి రాథోడ్, మల్లారెడ్డి, మహముద్ అలీ, ఎర్రబెల్లి దయాకర్ రావుతోపాటు పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

# సూర్యపేట జిల్లాలో విషాదం

### వ్యక్తిని బలిగొన్న భూ తగాదాలు

**సూర్యాపేట, జనవరి1:** సూర్యాపేట జిల్లాలో విషాదం చోటు చేసుకుంది. భూతగాదాలు ఓనిండు ప్రాణాన్ని బలితీసుకున్నాయి. నూతన సంవత్సర వేడుకలకు పిలిచి ఓ వ్యక్తిని దారుణంగా హతమార్చారు. ఈ విషాదకర సంఘటన చివ్వెంల మండలం లక్ష్మి తండాలో చోటు చేసుకుంది. తండాకు చెందిన ధరావత్ శేషు(39)కు అదే తండాకు చెందిన తన ప్రత్యర్థులతో కొంత కాలంగా భూ వివాదాలు చేటు చేసుకుంటున్నాయి. ఈ క్రమంలో శేషు ప్రత్యర్థులు న్యూఇయర్ వేడుకలకు పిలిచి కత్తితో గొంతు కోసి దారుణంగా హతమార్చారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. శేషు మృతితో తండాలో విషాదఛాయలు అలుముకున్నాయి. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఆలయాలకు పోటెత్తిన భక్తులు

**హైదరాబాద్, జనవరి1:** కొత్త సంవత్సరం వేడుకలు మంగళవారం అర్ధరాత్రి నుంచి బుధవారం తెల్లవారుజాము వరకు కొనసాగాయి. చిన్నా, పెద్దా న్యూ ఇయర్ సెలబ్రేషన్స్‌లో భాగస్వాములై.. కొత్త ఏడాదికి ఘనంగా స్వాగతం పలికారు. ఇక న్యూ ఇయర్ సంబురాలు ముగియడంతో.. బుధవారం ఉదయం నుంచి ఆలయాలకు భక్తులు పోటెత్తారు. దేశ వ్యాప్తంగా ఉన్న ప్రధాన ఆలయాలకు భక్తులు తరలి వెళ్తున్నారు. నూతన సంవత్సరం రోజున తమ ఇష్ట దైవాన్ని దర్శించుకుని, అంతా శుభం జరగాలని భక్తులు కోరుకుంటున్నారు. ఇక భక్తుల తాకిడిని ముందే ఊహించిన ఆలయాల అధికారులు.. వారి రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు చేశారు. తెలంగాణలోని యాదాద్రి, భద్రాద్రి, వేములవాడ, జోగులాంబతో పాటు ఇతర ఆలయాలకు భక్తులు బారులు తీరారు. దర్శనానికి 3 గంటల సమయం పడుతోంది. హైదరాబాద్ నగరంలోని చిలుకూరు బాలజీ టెంపుల్, బిర్లా మందిర్, పెద్దమ్మ తల్లి ఆలయం, జూబ్లీహిల్స్, హిమాయత్ నగర్‌లోని టీటీడీ ఆలయాలు, పద్మారావు నగర్‌లోని స్కంధగిరి టెంపుల్‌కు భక్తులు పోటెత్తారు.

# జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం

### మృతి చెందిన భార్యాభర్తలు

**జగిత్యాల, జనవరి1:** ధర్మపురి పట్టణంలోని జాతీయ రహదారిపై మంగళవారం అర్ధరాత్రి ఘోర ప్రమాదం జరిగింది. బైక్‌పై వెళ్తున్న ఇద్దరు దంపతులను వేగంగా వచ్చిన ఓ కారు ఢీకొట్టింది. దీంతో బైక్‌పై వెళ్తున్న భార్యాభర్తలిద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. భర్త అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, భార్య ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందింది. మృతులను రామయ్యపల్లె గ్రామానికి చెందిన కూస చంద్రయ్య(60), కూస భాగ్యమ్మ(55)గా పోలీసులు గుర్తించారు. న్యూ ఇయర్ సందర్భంగా రాత్రి ధర్మపురి చర్చిలో ప్రార్థనల నిమిత్తం దంపతులిద్దరూ వెళ్లారు. ప్రార్థనల అనంతరం తిరిగి స్వగ్రామానికి వెళ్తుండగా జాతీయ రహదారిపై వారి బైక్‌ను కారు ఢీకొట్టింది. మృతుల నివాసాల్లో విషాదఛాయలు అలుముకున్నాయి. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# నేటి నుంచి టీజీ టెట్-2024 పరీక్ష

**హైదరాబాద్,జనవరి1:** టీజీ టెట్ 2024 అర్హత పరీక్షలను ఈ నెల 2వ తేదీ నుంచి 20 వరకు నిర్వహించనున్నారు. ఈ పరీక్షలను కంప్యూటర్ బేస్డ్ విధానంలో నిర్వహించనున్నారు. టెట్ పరీక్షలకు 2.75 లక్షల మంది అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు. టెట్ హాల్ టికెట్లు 2024. అనే వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయి. జనవరి 2వ తేదీ నుంచి 20వ తేదీ వరకు పది రోజుల పాటు 20 సెషన్లలో పరీక్షలను నిర్వహించనున్నారు. ప్రతి రోజు రెండు సెషన్లు అంటే సెషన్ 1 ఉదయం 9 గంటల నుంచి 11.30 గంటల వరకు, సెషన్ -2 మధ్యాహ్నం 2 గంటల నుంచి 4.30 గంటల వరకు నిర్వహించనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. పేపర్-1 పరీక్షలను జనవరి 8, 9, 10, 18 తేదీల్లో నిర్వహించనున్నారు. పేపర్ -2 పరీక్షలను జనవరి 2, 5, 11, 12, 19, 20వ తేదీల్లో నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు. ఉదయం సెషన్‌కు హాజరయ్యే అభ్యర్థులను ఉదయం 7.30 నుంచి పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించనున్నారు. మధ్యాహ్నం సెషన్‌కు హాజరయ్యే వారిని మ. 12.30 గంటల నుంచి అనుమతించనున్నారు. ఇక పరీక్ష ప్రారంభానికి 15 నిమిషాల ముందే పరీక్షా కేంద్రం గేట్లను క్లోజ్ చేయనున్నారు. అంటే ఉదయం సెషన్‌లో ఉ. 8.45కు, మధ్యాహ్నం సెషన్‌లో 1.45 గంటలకు గేట్లను మూసివేయనున్నారు. అభ్యర్థులు తప్పనిసరిగా హాల్ టికెట్‌తో పాటు బ్లాక్ లేదా బ్లూ బాల్ పాయింట్ పెన్, గుర్తింపు కార్డు(ఆధార్, డ్రైవింగ్ లైసెన్స్, పాస్ పోర్ట్, పాన్ కార్డు, ఓటర్ ఐడీ) తీసుకెళ్లాలి. స్మార్ట్ వాచీలతో పాటు ఎలాంటి ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదు.

# చరిత్రలో కేసీఆర్ నిలిచిపోతారు

### ఎవరి వల్ల కానిది కేవలం కేసీఆర్ వల్లే సాధ్యమైంది
### మళ్లీ సీఎం అయితేనే రాష్ట్రం బాగు : మాజీ మంత్రి కేటీఆర్



**హైదరాబాద్, జనవరి1:** చరిత్రలో కేసీఆర్ ఎప్పటికీ నిలిచిపోతారని, ఎవరి వల్ల కానిది కేసీఆర్ వల్లే సాధ్యం అయిందని అది అందరికీ తెలుసునని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. తెలంగాణ ఉద్యమ రథసారథి కేసీఆర్.. చావునోట్లో తలపెట్టి తెలంగాణ సాధించిన నాయకుడు అని పేర్కొన్నారు. తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ పార్టీ క్యాలెండర్ ఆవిష్కరణ సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. ఆంగ్ల నూతన సంవత్సరం మొదటి రోజున తెలంగాణ భవన్‌కు విచ్చేసి బీఆర్ఎస్ నాయకత్వం మొత్తం ఇక్కడ కొలువుదీరి బీఆర్ఎస్ క్యాలెండర్‌ను ఆవిష్కరించు కోవడం సంతోషంగా ఉంది. మనందరం మనస్ఫూర్తిగా కాం క్షిస్తున్నది ఒక్కటే.. చావునోట్లో తలపెట్టి తెలంగాణ సాధించిన నాయకుడు కేసీఆర్ తిరిగి రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలనే ఒకే ఒక్క కోరితో గట్టిగా పని చేస్తున్నాం. కేసీఆర్ నాయ కత్వంలో మన పార్టీ మరిన్ని విజయాలు నమోదు చేయాలని, ప్రజల ఆశీస్సులు పూర్తిస్థాయిలో తిరిగి పొందా లని, మనకు ఎదురయ్యే అడ్డంకులు ఎదుర్కొనే శక్తి ఆ భగ వంతుడు మీకు ప్రసాదించాలని, మీ కుటుంబాలతో సుఖసం తోషాలతో ఉండాలని ఆకాంక్షిస్తున్నాను. కులమతాలకు అతీతంగా, ఎలాంటి ఇబ్బంది లేకుండా ఈ దేశం, రాష్ట్రం ఎల్లవేళలా ప్రశాంతంగా ఉండాలని మనస్ఫూర్తిగా కాంక్షిస్తున్నా ను అని కేటీఆర్ పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ క్యాలెండర్ ఆవిష్కరణ సందర్భంగా కేటీఆర్‌కు గులాబీ శ్రేణులు నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ చేత కేటీఆర్ కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమంలో శాసనమండలిలో ప్రతిపక్ష నేత ఎమ్మెల్సీ మధుసూదనాచారి, ఎంపీ సురేశ్ రెడ్డి, మాజీ మంత్రులు సత్యవతి రాథోడ్, మల్లారెడ్డి, మహముద్ అలీ, ఎర్రబెల్లి దయాకర్ రావుతోపాటు పలువురు ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు పాల్గొన్నారు.

# 500 పాయింట్లు ఊదేశారు... 900 కోట్లు తాగేశారు

(మొదటి పేజీ తరువాయి)

రోడ్డెక్కారు. ఫుల్లుగా మద్యం తాగి వాహనాలు నడుపుతూ పోలీసులకు పట్టుబడ్డారు. హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలో బ్లడ్ అల్కహాల్ కౌంట్ (బీఏసీ) 51-100 వరకు వచ్చినవారు 554 మంది, 101-200 వరకు 474, 201-300 వరకు 85, 301-400 వరకు 22, 401-500 వరకు 8 మంది, కౌంట్ 500 దాటినవారు ఐదుగురు ఉన్నారు. సైబరాబాద్ కమిషనరేట్ పరి?ధిలో 839 మందిపై డ్రంకెన్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు. వీరిలో బీఏసీ కౌంట్ 100-300 వరకు ఉన్నవారు 366 మంది, 300-500 వరకు వచ్చిన వారు 24 మంది, కౌంట్ 500 పైబడిన వారు నలుగురు ఉన్నారు. రాచకొండ పరిధిలో డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడిన వారిలో అత్యధిక బీఏసీ కౌంట్ 339గా ఉంది. పంజాగుట్ట ద్వారకాపురిలో డ్రంకెన్ డ్రైవ్ తనిఖీల్లో టీఎస09ఈకే 3617 వాహనం నడుపుతున్న రియాజుద్దీన్‌ను ట్రాఫిక్ పోలీసులు పరీక్షించారు. బీఏసీ కౌంట్ 550 రావడంతో వాహనాన్ని సీజ్ చేసి, కేసు నమోదు చేశారు. ఇప్పటికే ఆ వాహనంపై హెల్మెట్ లేకుండా నడిపిన 10 చలాన్లు పెండింగ్‌లో ఉన్నాయి.

### 287ఈవెంట్లకు ఎక్సైజ్‌శాఖ అనుమతి

నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా మద్యం పార్టీలకు రాష్ట్ర వ్యాప్తంగా 287 ఈవెంట్లకు ఎక్సైజ్ శాఖ అనుమ తిచ్చింది. వీటిలో అత్యధికంగా హైదరాబాద్, రంగారెడ్డి జిల్లా ల్లో 243 ఉండగా, ఇతర జిల్లాల్లో 44 ఉన్నాయి. ఈవెంట్‌లో పాల్గొనేవారి సంఖ్య, మద్యం వినియోగం ఆధారంగా ఈ అనుమతులను ఎక్సైజ్ శాఖ జారీచేస్తుంది. అనుమతి ధర రూ.5 వేల నుంచి రూ.2.50 లక్షల వరకు ఉంటుంది. మొత్తం ఈవెంట్లతో ఈసారి రూ.56.46 లక్షల ఆదాయం వచ్చిందని అధికారులు తెలిపారు. 2023లో 224 ఈవెంట్లకు అనుమతులివ్వగా రూ.44.76 లక్షల ఆదాయం వచ్చింది.

### ఐదుగురికి డ్రగ్స్ పాజిటివ్!

డిసెంబరు 31 రాత్రి హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ల పరిధిలో తెలంగాణ నార్కోటిక్స్ కంట్రోల్ బ్యూరో(ఎన్‌సీబీ) అధికారులు తనిఖీలు నిర్వహించారు. డ్రగ్ టెస్టింగ్ కిట్లతోపాటు మత్తుమందును పసిగట్టే పోలీసు జాగిలాలను రంగంలోకి దింపారు. పబ్బులు, రిసార్టులతో పాటు రోడ్ల మీద ఎన్‌సీబీ సిబ్బంది తనిఖీలు నిర్వహించారు. మంగళవారం అర్ధరాత్రి దాటిన తర్వాత వేర్వేరు ప్రాంతాల్లో మత్తుమందులు వాడిన ఐదుగురు యువకులు పట్టుబడ్డారని, డ్రగ్ టెస్టులో పాజిటివ్ రావడంతో వారిని అదుపులోకి తీసుకున్నామని ఎన్‌సీబీ డైరెక్టర్ సందీప్ శాండిల్య ఓ ప్రకటనలో తెలిపారు. మరోవైపు ఎక్సైజ్ పోలీసులు 30 నుంచి 40 ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపారు. మంగళవారం రాత్రి పలు ప్రాంతాల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. కొందరు గంజాయితో పట్టుబడ్డారు. బంజారాహిల్స్ పరిధిలో రెండు చోట్ల 313 గ్రాముల గంజాయి దొరికింది. ఇద్దరు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ఎస్ఆర్ నగర్ పరిధిలో 3.37 కేజీల గంజాయిని పట్టుకున్నారు.

### హైదరాబాదీల మనసు విశాలం!

హైదరాబాద్ ప్రజలు ఎంతో విశాల హృదయం కలిగిన వారు! మనోళ్లు చేసిన ఖర్చు, ఇచ్చిన టిప్పులతో ఈ విషయం వెల్లడైంది! కొత్త సంవత్సర వేడుకల్లో భాగంగా మంగళవారం రాత్రి ఓ వ్యక్తి రూ.18 వేలు ఖర్చు చేశారని స్విగ్గీ ఇన్‌స్టామార్ట్ వెల్లడించింది. అంతేనా ఓ ఆర్డర్ డెలివరీ చేసిన పార్ట్‌నర్‌కు రూ.1000 టిప్ ఇచ్చిన వ్యక్తి కూడా దేశం మొత్తం హైదరాబాద్‌లోనే ఉన్నారని తెలిపింది. బ్లింకిట్ అయితే దేశం మొత్తంమీద తమ ప్లాట్‌ఫామ్‌పై డెలివరీ పార్ట్‌నర్లకు టిప్‌ల రూపంలో డిసెంబరు 31న రూ.1.80 లక్షలు ఇచ్చారని.. హైదరాబాద్‌లో ఒక్కరే ఏకంగా రూ.2500 టిప్ ఇచ్చారని వెల్లడించింది.

# ఫార్ములా రేస్ కేసు నేటి నుంచి ఈడీ ప్రత్యక్ష విచారణ

**విచారణకు హాజరుకానున్న**
**ఐఏఎస్ అధికారి అర్వింద్**
**రేపు మాజీ సీఈ బీఎల్ఎన్ రెడ్డి**
**7న కేటీఆర్ హాజరు: సర్వత్రా ఉత్కంఠ**




**హైదరాబాద్,జనవరి 1:** ఫార్ములా ఈ-కార్ రేస్ కేసులో గురువారం నుంచి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ప్రత్యక్ష విచారణ చేపట్టనుంది. నిబంధనలకు విరుద్ధంగా రూ. 55 కోట్లను విదేశీ కంపెనీకి చెల్లించారనే అం శంపై ఈడీ కేసు నమోదుచేసి ఇప్పటికే వాటికి సంబంధించిన ఆధారా లను స్వాధీనం చేసుకుంది. బ్యాం కులు, హెచ్ఎండీఏ నుంచి అవసరమైన పత్రాలను సేకరించింది. గురువారం ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, శుక్రవారం హెచ్ఎండీఏ మాజీ సీఈ బీఎల్ఎన్ రెడ్డిలను విచారించనుంది. వీరి విచారణ తర్వా త ఈ కేసులో ఏ1గా ఉన్న మాజీ మంత్రి, బీఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ఈ నెల 7న విచారణకు పిలువనుంది. ఈ నేపథ్యం లో ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్ విచారణలో ఈడీ... ఏ అంశాలను సేకరిస్తుంది, ఆయన ఏం వాంగ్మూలం ఇస్తారనేదాని పై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. బీఎల్ఎన్ రెడ్డి విచారణ ముగిసిన తర్వాత ఈ కేసులో కేటీఆర్‌ను ఈడీ విచారిస్తుంది. చాలా సందర్భాల్లో ఈడీ విచారణకు పిలిచి అరెస్టు చేసిన ఉదాహరణలున్నాయి. ఈ నేపథ్యంలోనే ఇరువురు అధికారుల విచారణపై బీఆర్ఎస్ శ్రేణులు ఆసక్తిగా ఎదురు చూస్తున్నాయి. మరోవైపు కేటీఆర్ న్యాయవాదులు హైకోర్టులో వాదిస్తున్నంత సులభంగా ఈ కేసు వ్యవహారమేమీ లేదని.. డబ్బు బదలాయిం పు నిబంధనలకు విరు ద్ధంగా ఉండటం అనే ది కీలకమైన విష యంగా తెలుస్తోంది. మరోవైపు ఈ కేసుకు సం బంధించి హైకోర్టు తీర్పుతో ఈడీకి సం బంధం లేదని.. ఈడీ తన విచారణ తాను చేసుకుపోతుందని తెలుస్తోంది. ఓవైపు ఏసీ బీ కేసు, మరోవైపు ఈడీ కేసు ఒకేసారి చుట్టుముట్టడంతో కేటీఆర్‌కు ఊపిరిసలపని విధంగా మారిందని విశ్లేషకులు అంటున్నారు.

# రైతు భరోసాలో కోతలు, వడపోతలు

(మొదటి పేజీ తరువాయి)

రికార్డులను పరిశీలిస్తారని, కానీ.. గత ఏడాది కాలంలో నేరాల శాతం విపరీతంగా పెరిగిందని ఆందోళన వ్యక్తం చేశారు. డయల్-100కు కాల్‌చేస్తే ఆలస్యంగా స్పందిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయని తెలిపారు. తెలంగాణ పోలీసులు ఇలా కావడానికి సీఎం రేవంత్‌రెడ్డే కారణమని ఆరోపించారు. విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యేలు చింతా ప్రభాకర్, మాణిక్‌రావు, బీఆర్ఎస్ నేతలు పాల్గొన్నారు.

# ఫార్ములా ఈ.. లొట్టపీసు కేసు

(మొదటి పేజీ తరువాయి)

నెరపుతున్న సంబంధాలపై మీడియా ప్రశ్నించగా..' దిల్ రాజు నిర్మాతగా సంక్రాంతికి రెండు సినిమాలు ఉన్నాయి. ఆయన బాధలేవో ఆయన పడుతున్నారు' అంటూ ఫన్నీ వ్యాఖ్యలు చేశారు. **అక్టోబర్‌లో బీఆర్ఎస్ అధ్యక్ష పదవికి ఎన్నిక..** బీఆర్ఎస్ అధ్యక్ష పదవికి అక్టోబర్‌లో ఎన్నిక ఉంటుందని, కేసీఆర్‌తో పాటు తనను కూడా పార్టీ అధ్యక్షుడిగా ప్రతిపాదనలు పెడతానని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ స్పష్టం చేశారు. పార్టీ రాష్ట్ర కమిటీలో అన్ని వర్గాల నేతలకు అవకాశం కల్పిస్తామని, పార్టీ కోసం నిబద్ధతతో పనిచేసే వారికే ప్రాధాన్యత ఉంటుందన్నారు. అలాగే పలు నియోజకవర్గాలకు బాధ్యులను కూడా నియమిస్తామన్నారు. తమ పార్టీలో ఎవరూ అసంతృప్తిగా లేరని తెలిపారు. ప్రజలకు ఎలాంటి కష్టం వచ్చినా తెలంగాణ భవన్‌కు వస్తున్నారని, ఆ విషయాన్ని తాము గర్వంగా చెప్పుకొంటామని స్పష్టం చేశారు.

# బీసీలకిచ్చిన హామీల అమలేది సీఎం?

### తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో రేపు బీసీ మహాసభ: బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత



**హైదరాబాద్, జనవరి 1:** ఎన్నికల సమయంలో కామారెడ్డి సభలో ఆర్భాటంగా బీసీ డిక్లరేషన్ ప్రకటించిన సీఎం రేవంత్‌రెడ్డి వాటిని ఎందుకు అమలు చేయడం లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ప్రశ్నించారు. బీసీ వర్గాలకు ఎన్నో హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఒక్క హామీని నెరవేర్చలేదని మండిపడ్డారు. శుక్రవారం ఇందిరాపార్కు వద్ద చేపట్టనున్న బీసీ మహాసభ పోస్టర్‌ను బుధవారం ఆమె ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ బీసీలకిచ్చిన హామీలను అమలు చేయాలన్న డిమాండ్‌తో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో బీసీ మహాసభ నిర్వహించనున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీలకు తీరని అన్యాయం చేస్తోందని, ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్ల పెంపుపై కాలయాపన చేసే ప్రయత్నం చేస్తోందన్నారు. అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా.. హామీల అమలుపై రేవంత్ సర్కార్ దృష్టి పెట్టడంలేదని ఆరోపించారు. బీసీ కుల సంఘాలతోపాటు విద్యార్థి, ఇతర సంఘాల మద్దతుతో సావిత్రీబాయి పూలే జయంతిని పురస్కరించుకొని ఈ నెల 3న మహాసభ నిర్వహించనున్నట్లు ఆమె వెల్లడించారు. ఈ సభకు భారీఎత్తున హాజరై విజయవంతం చేయాలని కార్యకర్తలకు కవిత పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ కులాల ప్రతినిధులు, విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# భగీత్ సింగ్ ఫౌండేషన్ అధ్యక్షులు కిషోర్ కుమార్ ఆధ్వర్యంలో అభాగ్యులకు దుప్పట్లు మరియు పండ్లు పంపిణీ



కూకట్ పల్లి, జనవరి 1(వాయిస్ టుడే) హైదరాబాద్ మహానగరంలో ఎంతో మంది అనాథలు, అభాగ్యులు ఫుట్ పాత్, బస్టాపులలో చలికాలం వేళ్ళో రోడ్డు పక్కన ఉండే అభాగ్యులు, పేదవారు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ తరుణంలో వృద్ధులు, ఆస్తమా పేషంట్లు దృష్టిలో ఉంచుకుని భగీత్ సింగ్ ఫౌండేషన్ వారి ఆపన్నహస్తాన్ని అందిస్తూ మానవత్వానికి ఉదాహరణగా నిలుస్తోంది. ఈ నేపథ్యంలో పేదలకు సహాయపడాలనే సంకల్పంతో గత 12 సంవత్సరాలుగా ముందుకు సాగుతున్న భగీత్ సింగ్ ఫౌండేషన్ మరోసారి తమ సేవా దృక్పథాన్ని చాటుకుంది. భగీత్ సింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి దుర్గా ప్రసాద్ పుట్టినరోజు సందర్భంగా డిసెంబరు 31న రోడ్డు పక్కన ఆశ్రయించిన పేద ప్రజలకు దుప్పట్లు మరియు పండ్లు పంపిణీ చేశారు."ప్రతిఒక్కరికీ చలికాలం వేళ వేడిని అందించడం, ఆహార సదుపాయం కల్పించడం మానవ సహజ బాధ్యత. అందుకే భగీత్ సింగ్ ఫౌండేషన్ పలు సేవా కార్యక్రమాలు గత 12 సంవత్సరాలుగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నగరంలో చలి తీవ్రత బాగా పెరగడం వలన హైదరాబాద్ నగరంలోని రోడ్డు ఫుట్ పాత్ పై సేదతీరే అభాగ్యులు పేదవారు ఇబ్బందులకు గురి అవుతున్నారని, వారిని వెంటనే షెల్టర్ జోన్లకు తరలించాలని జీహెచ్ఎంసి అధికారులను కోరారు. భగీత్ సింగ్ ఫౌండేషన్ అధ్యక్షులు, బీజేపీ ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి, పోలాకి కిషోర్ కుమార్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో భగీత్ సింగ్ ఫౌండేషన్ అధ్యక్షులు కిషోర్ కుమార్ పోలాకి, ప్రధాన కార్యదర్శి రేగాల దుర్గా ప్రసాద్, కార్యదర్శి రట్టి భీమ రాజు, మున్న , ఫౌండేషన్ సభ్యులు ఏ. దేవా, రట్టి గజపతి, రేగాల తమ్మినాయుడు, రట్టి నవీన్, సాయి, రాజు, చిన్నారి రేగాల మోక్ష మొదలగు సభ్యులు పాల్గొన్నారు.



## ఓక్రిడ్జ్ విద్యార్థులకు ఆర్కిటెక్చర్ పై అవగాహన

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు: ఔట్ రీచ్ లో భాగంగా, బాచుపల్లిలోని ఓక్రిడ్జ్ ఇంటర్నేషన్ స్కూల్ విద్యార్థులకు ఆర్కిటెక్చర్ పై అవగాహన కల్పించే కార్యక్రమాన్ని బుధవారం గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ లో నిర్వహించారు. ముఖాముఖి, కొన్ని ప్రయోగాత్మక కార్యకలాపాలతో పాటు గీతం హైదరాబాద్ ప్రాంగణ సందర్శనను కూడా ఏర్పాటు చేశారు. విద్యార్థులకు ఆర్కిటెక్చర్ రంగంలో విలువైన అంతర్దృష్టులను అందించం, వారిలో ఉత్సుకతను పెంపొందించడం లక్ష్యంగా దీనిని నిర్వహించారు.

ఆర్కిటెక్చర్ అధ్యాపకులు అభిషేక్ కుమార్ సింగ్, స్నిగ్ధా రాయ్ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యా అవగాహన, సృజనాత్మక స్ఫూర్తిని ప్రోత్సహించడానికి రూపొందించిన ఆకర్షణీయమైన కార్యకలాపాలతో విద్యార్థులను ఉత్సాహపరిచారు. డిజైన్ సూత్రాలు, స్థిరమైన నిర్మాణ పద్ధతులు, కమ్యూనిటీలను రూపొందించడంలో ఆర్కిటెక్చర్ యొక్క సామాజిక పాత్రతో సహా వాస్తు విద్య, దాని అభ్యాసం యొక్క ముఖ్య అంశాలను వారికి వివరించారు. ఈ చొరవ విద్యార్థులకు వాస్తుశిల్పం పట్ల ఆసక్తిని రేకెత్తించడమే గాక, సమాజం, పర్యావరణంపై నిర్మాణాల గణనీయమైన ప్రభావం గురించి స్పష్టమైన అవగాహనను కల్పించింది.



## క్రీడల అభివృద్ధికి సంపూర్ణ సహకారం

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు: క్రీడలు దినచర్యలో భాగం కావాలని, క్రీడల అభివృద్ధికి ఎల్లప్పుడూ సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్చెరు డివిజన్ పరిధిలోని మైత్రి మైదానంలో నూతన సంవత్సరం సందర్భంగా నిరంజన్ ఎలెవన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 31స్ట్ నైట్ క్రికెట్ టోర్నమెంట్ ముగింపు కార్యక్రమానికి ఎంఎల్ఏ జిఎంఆర్ ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుండే క్రీడలపై ఆసక్తి పెంపొందించుకోవాలని కోరారు. పటాన్చెరు నియోజకవర్గంలో క్రీడారంగం అభివృద్ధికి పెద్ద పీట వేయడంతో పాటు ప్రతి గ్రామంలో క్రీడా ప్రాంగణాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. వీటితోపాటు పటాన్చెరు, అమీన్పూర్, జిన్నారం లలో ఐదు ఎకరాల విస్తీర్ణంలో మినీ స్టేడియాలు నిర్మిస్తున్నామని తెలిపారు. రాష్ట్ర జాతీయ పోటీలలో పాల్గొనే క్రీడాకారులకు సైతం సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. గత 17 సంవత్సరాలుగా యువత కోసం 31 నైట్ క్రికెట్ పోటీలు ఏర్పాటు చేయడం పట్ల నిర్వాహకులను అభినందించారు అనంతరం విజేతలుగా నిలిచిన నిరంజన్ 11, నిలిచిన కేబీఎన్ జట్లకు ట్రోఫీలు అందజేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, మైత్రి క్రికెట్ క్లబ్ అధ్యక్షులు హనుమంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నరసింహారెడ్డి, పట్టణ పుర ప్రముఖులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నూతన శుభాకాంక్షలు తెలిపిన పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ



శేరిలింగంపల్లి, జనవరి 1(వాయిస్ టుడే) శేరిలింగంపల్లి నియోజకవర్గం పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ నూతన సంవత్సర వేడుకలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ 2025 ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జూబ్లీహిల్స్ లోని వారి నివాసంలో కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ తో మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన పీఏసీ చైర్మన్ అరికెపూడి గాంధీ కొత్త ఆశలు కొత్త అవకాశాలతో మంచి ఆరోగ్యం, మానసిక ప్రశాంతతతో మీ జీవితం ఆనందకరంగా మీ కుటుంబం సాగిపోవాలని ఆకాంక్షించారు.



కూకట్ పల్లి : జనవరి1(వాయిస్ టుడే): కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు తూము, బద్రి సిద్ధార్థ లు ఆంగ్ల నూతన సంవత్సర వేడుకల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డికి జూబ్లీహిల్స్ లోని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి నూతన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ అగ్రనేతలు

కూకట్‌పల్లి, జనవరి 1(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ బండి రమేష్, సీనియర్ నేత గొట్టిముక్కల వెంకటేశ్వరరావులు నూతన సంవత్సర వేడుకలను పురస్కరించుకుని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి 2025 ఆంగ్ల నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జూబ్లీహిల్స్ లోని వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ కొత్త ఆశలు కొత్త అవకాశాలతో మంచి ఆరోగ్యం, మానసిక ప్రశాంతతతో మీ జీవితం ఆనందకరంగా మీ కుటుంబాం సాగిపోవాలని ఆకాంక్షించారు.



# కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికలకి వెళ్తే కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్తాం



### తెలంగాణ జాగృతి నాయకుడు బొడ్డుపల్లి లింగం

సికింద్రాబాద్, జనవరి 01 (వాయిస్ టుడే ప్రతినిధి): కామారెడ్డి డిక్లరేషన్ అమలు చేయకుండా కాంగ్రెస్ పార్టీ స్థానిక సంస్థ ఎన్నికల్లోకి వెళ్తే బీసీలు కాంగ్రెస్ పార్టీకి తగిన బుద్ధి చెప్తామని తెలంగాణ జాగృతి నాయకుడు బొడ్డుపల్లి లింగం అన్నారు. బుధవారం రోజు ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల వద్ద బీసీ మహాసభ గోడపత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనవరి 3న సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఇంద్ర పార్క్ లో కామారెడ్డి డిక్లరేషన్లు అమల పరచాలని స్థానిక సంస్థల్లో అమలు సాధనకై బీసీ మహాసభ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ఆధ్వర్యంలో నిర్వహించబోతున్నామని తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన కామారెడ్డి బిసి డిక్లరేషన్ అమలు పరచలేని పక్షంలో బీసీ మహాసభ ద్వారా జాగ్రుతమై కాంగ్రెస్ పార్టీపై బీసీలంతా ఏకమై కాంగ్రెస్ పార్టీ పై యుద్ధం ప్రకటిస్తామని హెచ్చరించారు.



ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డిని ఆయన నివాసంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియచేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు అమ్మనబోల్ భరత్ రెడ్డి.

– ఇబ్రహీంపట్నం (వాయిస్ టుడే)

## నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన కేశబోయిన శ్రీధర్



హైదరాబాద్:- జనవరి 01బీ( వాయిస్ టూ డే) బీజేపీ నేత కేశబోయిన శ్రీధర్, బీజేపీ హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ గౌతమ్ రావు, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, ఖైరతాబాద్ మాజీ ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ప్రతి ఒక్కరూ విజయవంతమైన మరియు సంపన్నమైన సంవత్సరం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు పందిర్ల ప్రసాద్, రాకేష్ కొఠారి, మల్లేష్, సుధాకర్, కృష్ణ కుమార్, శీర్ సాగర్, తదితరులు పాల్గొన్నారు.



## సీఎం రేవంత్ రెడ్డిని కలిసి న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలియజేసిన నీలం మధు

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు: రాష్ట్ర ప్రజలకు సంక్షేమ పథకాలు అందిస్తూనే రాష్ట్రాని సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కాంగ్రెస్ మెదక్ పార్లమెంట్ సభ్యులు నీలం మధు ముదిరాజ్ అన్నారు. నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని హైదరాబాదులోనీ ఆయన నివాసంలో కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేసిన కాంగ్రెస్ పార్టీ మెదక్ పార్లమెంట్ కాంటెస్టెడ్ క్యాండిడేట్ నీలం మధు ముదిరాజ్. దీనికి స్పందనగా ముఖ్యమంత్రి కూడా చిరునవ్వుతో నీలం మధు ముదిరాజ్ కు అందరూ బాగుండాలని నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఓ పక్క సంక్షేమం, మరోపక్క అభివృద్ధి దిశగా ముందుకు తీసుకెళ్తున్నారని నీలం మధు ముదిరాజ్ తెలిపారు. అర్అర్ఆర్, మూసీ నది ప్రక్షాళన వంటి ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు చేపట్టి ప్రజలకు ఎంతో ఉపయోగపడే విధంగా అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్న రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి మనందరం ఎల్లవేళలా అండగా ఉంటూ కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన ఆకాంక్షించారు. కాంగ్రెస్ పాలన అంటే ప్రజాపాలనకు నిలువెత్తు నిదర్శనమని తెలిపారు.



## శ్రీ గణేష్ గడ్డ సిద్ధి గణపతి ని దర్శించుకున్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు: నూతన సంవత్సరంలో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఆర్థిక అభ్యున్నతి సాధించాలని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అభిలాశించారు. నూతన సంవత్సరం సందర్భంగా బుధవారం పటాన్చెరు మండలం రుద్రారం గ్రామ పరిధిలోని శ్రీ గణేష్ గడ్డ సిద్ధి గణపతి దేవాలయాన్ని ఆయన దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మాజీ జెడ్పిటిసి సుధాకర్ రెడ్డి, రుద్రారం పిఎసిఎస్ చైర్మన్ పాండు, గ్రామ మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి, సీనియర్ నాయకులు వెంకటరెడ్డి, దశరథ రెడ్డి, ఆలయ మాజీ చైర్మన్ నరసింహా రెడ్డి, కమిటీ సభ్యులు, వెంకన్న, ఆలయ ఈవో లావణ్య, తదితరులు పాల్గొన్నారు.



## లాలపేట్ బీసీ హాస్టల్ సందర్శించిన మంత్రి పొన్నం, డిప్యూటీ మేయర్‌లు

### విద్యార్థుల సమస్యలపై అధికారులకు కఠిన ఆదేశాలు

సికింద్రాబాద్, జనవరి 01 (వాయిస్ టుడే ప్రతినిధి): నూతన సంవత్సరాన్ని పురస్కరించుకుని లాలాపేట్ లోని బీసీ హాస్టల్ ను మంత్రి పొన్నం ప్రభాకర్, గ్రేటర్ హైదరాబాద్ నగర డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, హైదరాబాద్ కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా మంత్రి హాస్టల్ ను పరిశీలించి, విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు నూతన మెనూ అందడం లేదని తెలియజేయడంతో, మంత్రి హాస్టల్ వార్డెన్, సంక్షేమ శాఖ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. మంత్రివర్యులు అధికారులను గట్టిగా హెచ్చరిస్తూ, కొత్త మెనూ ప్రకారం ఆహారం అందించాలన్నారు. మార్పు లేకపోతే చర్యలు తప్పవని స్పష్టం చేశారు. అనంతరం విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందుతుందని భరోసా ఇచ్చారు. డిప్యూటీ మేయర్ శ్రీమతి మోతే శ్రీలత శోభన్ రెడ్డి మాట్లాడుతూ, హాస్టల్ విద్యార్థుల అవసరాలు పట్టించుకోవడం మన బాధ్యత అని, వారి ఆరోగ్యం అభ్యున్నతికి నాణ్యమైన ఆహారం చాలా ముఖ్యం అని సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలి అని సూచించారు. ఈ కార్యక్రమంలో, టిటియుసి రాష్ట్ర అధ్యక్షుడు మోతే శోభన్ రెడ్డి, సికింద్రాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## నియోజకవర్గ ప్రజలకు ఆంగ్ల సంవత్సరంలో ప్రజలు సుఖశాంతులతో ఉండాలి

### పీఏసీ చైర్మన్, అరికెపూడి గాంధీ

శేరిలింగంపల్లిబీ జనవరి1(వాయిస్ టుడే) శేరిలింగంపల్లి నియోజకవర్గ ప్రజానీకానికి పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ 2025 ఆంగ్ల నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన మారబోయిన రాజు యాదవ్, అక్తర్,మహమ్మద్ బేగ్, రాజు యాదవ్, అష్రాఫ్, రాజ్ యాదవ్,క్రిశాంక్, పవన్, యాసీన్ మరియు తదితరులు పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ మాట్లాడుతూ ప్రజలందరూ గత సంవత్సరాన్ని స్మరించుకుంటూ నూతన సంవత్సరంలోకి అడిగిడుతూ ఈ నూతన సంవత్సరం ఆశలు, ఆశయాలు మరియు విజయాలు చేకూరి, సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు. ?ఈ 2025 ఆంగ్ల నూతనసంవత్సర కాలంలో మీరు నిత్యనూతన ఉత్సహాం తో, చిరునవ్వుతో ఉండాలని , మీ జీవితాల్లో కొత్త వెలుగు నింపాలని, మీరు చేయబోయే ప్రతీ కార్యం లో మీకు విజయం సిద్ధించాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తూ ?మీకు? మీ కుటుంబసభ్యులకు 2025 ఆంగ్ల ?నూతన సంవత్సర శుభాకంక్షాలు గాంధీ తెలిపారు.



## పటాన్ చెరులో 31వ నైట్ క్రికెట్ టోర్నమెంట్ విజయవంతంగా ముగిసింది

**యువతలో క్రీడాల ఉత్సాహాన్ని పెంపొందించడంలో మాదిరి ప్రిథ్వీరాజ్ ముఖ్య పాత్ర పోషించారు.**

**ఈ టోర్నమెంట్‌లో నిరంజన్-A జట్టు విజేతగా నిలవగా, కెబీన్-B జట్టు రన్నరప్‌గా నిలిచింది**

వాయిస్ టుడే న్యూస్ పటాన్చెరు: పటాన్ చెరు పట్టణంలోని మైత్రి మైదానంలో డిసెంబర్ 31న నిర్వహించిన 31వ నైట్ క్రికెట్ టోర్నమెంట్ ఘనంగా ముగిసింది. బుధవారం జరిగిన ముగింపు వేడుకలకు బీఆర్ఎస్ యువ నాయకుడు మాదిరి ప్రిథ్వీరాజ్ అతిథిగా హాజరయ్యారు. ఆయన, స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తో కలిసి విజేతలకు ట్రోఫీలు అందజేశారు. ఈ సందర్భంగా మాదిరి ప్రిథ్వీరాజ్ మాట్లాడుతూ, క్రీడలు యువతకు నైపుణ్యాలు మరియు శారీరక ఉత్సాహాన్ని పెంచుతాయని, ఇలాంటి కార్యక్రమాలకు ప్రిథ్వీరాజ్ ఎల్లప్పుడూ మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. టోర్నమెంట్‌లో ప్రతిభ చూపిన క్రీడాకారులకు 12 విభాగాల్లో నగదు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో విజయ్, హనుమంత్ రెడ్డి , మల్లేష్, నర్సింహ, శ్రీనివాస్, ఆదిత్య దయానంద గారు తదితర స్థానిక నాయకులు, నిర్వాహకులు, క్రీడాకారులు, మరియు పెద్ద సంఖ్యలో ప్రేక్షకులు పాల్గొన్నారు.

# యువతలో మార్పు చాల అవసరం

**మానవతా సంస్థ వ్యవస్థాపకులు అల్లూరి శ్రీనివాస్ వివేకానంద స్ఫూర్తి యాత్ర ప్రారంభం**



సికింద్రాబాద్, జనవరి 01 (వాయిస్ టుడే ప్రతినిధి): నేటి సమాజంలో యువత పెడదోవ పట్టి వ్యసనాల బారిన పడి నాశనమ వుతున్నారని, యువతలో మార్పు చాల అవసరమని, వారిలో పరివర్తనకు నాంది పలకాలనీ మానవతా సంస్థ వ్యవస్థాపకులు అల్లూరి శ్రీనివాస్ అన్నారు. అల్లూరి శ్రీనివాస ఆధ్వర్యంలో బుధవారం రోజు హైదరాబాద్ లో ఘనంగా వివేకానంద స్ఫూర్తి యాత్ర ప్రారంభమైంది. ఉదయం 6 గం నుండి 9 గం వరకు నెక్లెస్ రోడ్ ట్యాంక్ బండ్ - దోమలగూడ మీదుగా యాత్ర కొనసాగింది. అనంతరం రామకృష్ణ మటం లో కల్పతరు దినోత్సవ సందర్భంగా శ్రీనివాస్ వివేకానంద స్ఫూర్తి యాత్ర ప్రారంభించారు. ఈ యాత్ర జనవరి 12 వ తేదీ 2025 వరకు వివిద గ్రామాలలో, వివిధ జిల్లాలలో జరుగు తుందన్నారు. సేవ సమితిలు, స్వచ్ఛంద సేవ సంస్థలు, విద్యా సంస్థలు, మానవతా స్టడీ సెంటర్లు ఈ మహత్తర కార్యక్రమానికి తమ తమ ప్రాంతాలలో నాయకత్వం వహించి స్వామి వివేకానంద స్ఫూర్తిని పంచి యువత లో పరివర్తనకు నాంది పలకాలన్నారు. కార్యక్రమంలో విద్యార్థులకు మొక్కలు పెంచడం ప్రకృతి ని కాపాడటం, ప్లాస్టిక్ నీ నిర్మూలించడం, సంస్కారవంతమైన విద్య ఫిట్‌నెస్ టెక్నిక్స్ (శక్తిని బలాన్ని పెంచుకునే సాధనలు), యోగ అభ్యాసాలు & బ్యాలెన్సింగ్, ఆత్మవిశ్వాసం & ఏకాగ్రత వంటి వాటి గూర్చి వివరించారు. ఈ నూతన సంవత్సరం లో వేయి పాఠశాలలు, కళాశాలలో పిల్లలకు స్ఫూర్తి నింపాలని, వ్యకిత్వ వికాసాన్ని, యోగ, సంస్కార వంతమైన విద్యను అందించాలని సంకల్పించామన్నారు. నేటి తరానికి ఎంతో మంది వివేకనందులు ఈ సంకల్పానికి యువత నడుం భిగించాలి అని పిలుపునిచ్చారు.యువజన దినోత్సవం నాటికి గ్రామ గ్రామానికి వివేకానంద చైతన్య స్ఫూర్తి నింపే లక్ష్యంతో ముందుకు వెళ్తుందని, యువతి యువకులకు గొప్ప అవకాశం అని విద్యార్థులు, యువతీ యువకులు ఈ అవకాశాన్ని వినియోగించు కోవాలన్నారు. విశ్వ మానవతా సంస్థ, ఇతర సేవ సంస్థలు స్వచ్ఛంద కార్యకర్తలు ఐక్యంగా నిర్వహించే ఈ యాత్ర కు కళాశాలలు, పాఠశాలలు, విద్యార్థులు ముందుకు వచ్చి ఉత్సాహంగా పాల్గొనాలని పిలుపునిచ్చారు. టి వై టి టి సి అధ్యక్షులు రవికిషోర్, S3 ఫౌండేషన్ సరస్వతి అమ్మ పిల్లలను అభినందించి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సూర్య ప్రకాష్, మమత, జ్ఞానేశ్వర్, నందిని, తేజ, అతిథి, సునీత, యోగ టీచర్ శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.



## పటేల్ క్రికెట్ లీగ్ పోటీల పోస్టర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

**మున్నూరు కాపు జర్నలిస్ట్ ఫోరం పటేల్ యూత్ ఫోర్సు ఆధ్వర్యంలో నిర్వహించనున్న పటేల్ క్రికెట్ లీగ్ పోటీల పోస్టర్‌ను**

**ప్రభుత్వ విప్ వేములవాడ నియోజకవర్గ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ బుధవారం ఘనంగా ఆవిష్కరించారు.**

ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, "క్రీడలు యువతలో సానుకూల ఉత్సాహాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయి న్నారు. ఈ టోర్నమెంట్ యువకుల ప్రతిభను వెలికితీయటానికి వేదికగా నిలుస్తుంది అని పేర్కొన్నారు. మున్నూరు కాపు జర్నలిస్టు ఫోరం , పటేల్ యూత్ ఫోర్స్ వ్యవస్థాపక అధ్యక్షులు కొత్త లక్ష్మణ్ పటేల్ మాట్లాడుతూ మాట్లాడుతూ, మున్నూరు కాపు జర్నలిస్టు ఫోరం , పటేల్ యూత్ ఫోర్స్ ఆధ్వర్యంలో ఈ క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించబడుతోందన్నారు.

ఈ పోటీలు క్రీడాభివృద్ధికి తోడ్పాటుగా, యువతలో ఐక్యతను పెంపొందించడమే లక్ష్యంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జనవరి 10, 11, 12 తేదీలలో కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్ఆర్ కళాశాల గ్రౌండ్ లో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ టోర్నమెంట్‌లో పాల్గొనే విజేతలకు నగదు బహుమతులు ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో మున్నూరు కాపు జర్నలిస్టు ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులు నూగురి మహేష్ పటేల్, కరీంనగర్ మున్నూరు కాపు జర్నలిస్ట్ ఫోరం జిల్లా అధ్యక్షులు వేల్పుల శ్రీనివాస పటేల్, జగిత్యాల జిల్లా అధ్యక్షులు వంగల రమేష్ పటేల్, ప్రధాన కార్యదర్శి ఎర్రం చందు పటేల్, రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు రాచర్ల రాజు పటేల్, కూసం రాజు పటేల్, నియోజకవర్గ నాయకులు సోయినేని కరుణాకర్ పటేల్, చిలుక సంతోష పటేల్ పాల్గొన్నారు.

## బుక్ ఫెయిర్‌కు 13 లక్షల మంది సందర్శకులు



బషీర్‌బాగ్: హైదరాబాద్‌లో 11 రోజులపాటు నిర్వహించిన 37వ హైదరాబాద్ బుక్ ఫెయిర్‌ను 13 లక్షల మంది సందర్శించారని బుక్ ఫెయిర్ సొసైటీ వెల్లడించింది. బుక్ ఫెయిర్‌లో ఏర్పాటు చేసిన బుక్ డొనేషన్ వెల్‌కు విశేష స్పందన లభించిందని, వేలాదిగా వచ్చిన ఈ పుస్తకాలను నల్గొండ చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రంథాలయ సమాచార కేంద్రం, కొల్లాపూర్ గ్రంథాలయం, విపంచి ఫౌండేషన్, సంస్థాన్ నారాయణపురం మండలం జనగామ గ్రామంలోని కాళోజీ గ్రంథాలయానికి అందజేసినట్లు తెలియజేసింది. బుధవారం బషీర్‌బాగ్ దేశోద్ధారక భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ యాకూబ్, కార్యదర్శి ఆర్.శ్రీనివాస్ తదితరులు మాట్లాడారు. తెలుగు రాష్ట్రాలతో పాటు దేశవ్యాప్తంగా 210 ప్రచురణకర్తలు, పంపిణీదారులు 350 స్టాళ్లలో పుస్తకాలు ప్రదర్శించారని గుర్తు చేశారు. 25 మంది రచయితలు తమ సొంత రచనలు, ప్రచురణలను విక్రయించారన్నారు. 60 పుస్తకావిష్కరణలు జరిగాయని చెప్పారు. యువత ఎక్కువగా పుస్తకాలను కొనుగోలు చేయడం సంతోషకరమన్నారు. సొసైటీ ఉపాధ్యక్షుడు కె.బాల్‌రెడ్డి, బి.శోభన్‌బాబు, కోశాధికారి పి.నారాయణరెడ్డి, సభ్యులు స్వరాజ్ కుమార్, కృష్ణారెడ్డి, టి.సాంబశివరావు పాల్గొన్నారు.


## హైదరాబాద్ మార్కెట్‌లో మామిడి కళకళ

### ఏడాది ఆరంభంలోనే క్రయవిక్రయాలు ప్రారంభం



అబ్దుల్లాపూర్‌మెట్: మామిడి పేరు చెబితే నోరూరని వారుండరనే చెప్పాలి. ఏటా జనవరి ఆఖరివారం, ఫిబ్రవరి తొలివారంలో మామిడి హైదరాబాద్ మార్కెట్‌కు వస్తోంది. అప్పుడే క్రయవిక్రయాలు ప్రారంభమవుతాయి. ఈ ఏడాది తొలి వారంలోనే హైదరాబాద్ మార్కెట్‌లో మామిడి దర్శనమిచ్చింది. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్‌మెట్ మండలం బాటసింగారంలోని గడ్డిఅన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలోని పండ్ల మార్కెట్‌కు తమిళనాడు, ఏపీలోని అనంతపూర్ ప్రాంతాల నుంచి మామిడి రావడం ప్రారంభమైంది. బుధవారం రెండు లోడ్ల మామిడికాయలు మార్కెట్‌లో విక్రయానికి వచ్చాయి. సుమారు 160 క్వింటాళ్ల మామిడి జనవరి తొలి రోజునే మార్కెట్‌కు రావడం గమనార్హం. ప్రస్తుతం ఆయా రకాలు క్వింటా ధర రూ.1650 నుంచి రూ.2400 వరకు పలుకుతోంది. తోతాపరి, బేనిషన్ రకాలు వస్తున్నాయి. జులై వరకు మామిడి క్రయవిక్రయాలు జరుగుతాయి. ఈ ఏడాది ముందుగానే ప్రారంభమైన మామిడి.. హైదరాబాద్ మార్కెట్‌కు ఏ స్థాయిలో వస్తుందో, గడ్డిఅన్నారం మార్కెట్‌కు ఎంత ఆదాయం తెచ్చి పెడుతుందో వేచి చూడాలి.

# స్ప్రింగ్ ఫెస్ట్ 66వ ఎడిషన్‌తో మళ్లీ వచ్చేసింది!



స్ప్రింగ్ ఫెస్ట్ భారతీయ సాంకేతిక సంస్థ ఖరగ్‌పూర్ యొక్క వార్షిక సాంస్కృతిక మరియు సామాజిక ఉత్సవం. ఆన్‌లైన్‌లో 2 మిలియన్లకు పైగా చేరుకతో, స్ప్రింగ్ ఫెస్ట్ ఆసియాలో అత్యంత భారీ సాంస్కృతిక ఉత్సవాలలో ఒకటిగా విద్యార్థులచే పూర్తిగా నిర్వహించబడుతుంది. దేశంలోని 800కు పైగా ప్రధాన కాలేజీల నుండి ఉత్సాహభరితమైన విద్యార్థులు ఈ మూడురోజుల మజిలీ కోసం ఖరగ్‌పూర్‌కు తరలివస్తారు. స్ప్రింగ్ ఫెస్ట్ 2024, 26-28 జనవరి 2024 తేదీల్లో, తన 65వ ఎడిషన్‌ను ఘనంగా జరుపుకుంది. స్ప్రింగ్ ఫెస్ట్ 66వ ఎడిషన్ జనవరి 24 నుండి జనవరి 26, 2025 వరకు జరగనుంది.

స్ప్రింగ్ ఫెస్ట్ విజయవంతంగా "హిచ్ హైక్" అనే దేశవ్యాప్త ప్రిలిమినరీ రౌండ్‌ను నిర్వహించింది, ఇది నృత్యం, నాటకం, సంగీతం, ఫ్యాషన్ మొదలైన అనేక కళాత్మక కార్యక్రమాలను కలిగి ఉంది. ఈ ఉత్సాహభరిత ఈవెంట్ దేశంలోని 10 ప్రముఖ నగరాల్లో జరిగింది: ఢిల్లీ, ముంబై, పుణే, బెంగళూరు, హైదరాబాదు, అహ్మదాబాద్, విశాఖపట్నం, లక్నో, జైపూర్, చండీగఢ్. ఈ ప్రిలిమ్స్‌కు తమ అమూల్యమైన సమయాన్ని కేటాయించిన న్యాయమూర్తులకు స్ప్రింగ్ ఫెస్ట్ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతుంది. పాల్గొన్న విద్యార్థుల ఉత్సాహం మరియు నిర్వాహక బృందం కృషితో ఈ వేడుక మరింత రసవత్తరంగా సాగింది.

ప్రిలిమ్స్ అనంతరం, నృత్యం, నాటకం, సంగీతం, ఫ్యాషన్, సాహిత్య పోటీలు తదితర అంశాలకు కోల్‌కతా, భువనేశ్వర్, పట్నా, రాంచీ, గౌహతి, రాయ్‌పూర్ నగరాల్లో ఎలిమినేషన్ రౌండ్లు నిర్వహించబడతాయి. ఈ పోటీల్లో పాల్గొనాలని ఆసక్తి కలిగిన విద్యార్థులు లేదా సాంస్కృతిక అకాడమీలు eliminations.springfest.in% వెబ్‌సైట్‌ను సందర్శించి ముందుగానే తమను తమ ఇష్టమైన ఈవెంట్లకు నమోదు చేసుకోవచ్చు.

ఇందులో ప్రత్యేకంగా, దేశవ్యాప్త రాక్ బ్యాండ్ పోటీ - "బ్యాటిల్ ఆఫ్ బ్యాండ్స్ - వైల్డ్‌ఫైర్" గురించి తెలియజేస్తున్నాం. ఇది ముంబై, బెంగళూరు, ఢిల్లీ, కోల్‌కతా, షిల్లాంగ్ నగరాల్లో జరగనుంది, మరియు విజేతలకు 1.5 లక్షల రూపాయల నగదు బహుమతి ఉంది. తమ ప్రతిభను ప్రదర్శించి, స్ప్రింగ్ ఫెస్ట్ చరిత్రలో గుర్తింపు పొందాలనుకునే బ్యాండ్లు wildfire.springfest.in ద్వారా తమను నమోదు చేసుకోవచ్చు.

స్ప్రింగ్ ఫెస్ట్‌లో మొత్తం 13 వర్గాలకు చెందిన 130కిపైగా పోటీలు జరుగుతాయి, ఇందులో దేశంలోని అత్యుత్తమ ప్రతిభావంతులు పాల్గొంటారు. ఈ పోటీల మొత్తం బహుమతి విలువ రూ. 35 లక్షలు. ప్రతి ఏడాదీ, స్ప్రింగ్ ఫెస్ట్ కొత్త కార్యక్రమాలను పరిచయం చేస్తుంది, అవి మీ సృజనాత్మకతను పదిలపరచడమే కాకుండా మీలోని దాగి ఉన్న ప్రతిభను వెలికితీయడంలో సహాయపడతాయి. గత ఏడాది, స్ప్రింగ్ ఫెస్ట్ సామాజిక స్పృహ కలిగిన కార్యక్రమం "ప్రబల్ - ఫైటింగ్ స్ట్రాంగర్, వన్ సెల్ అట్ ఎ టైమ్" ప్రారంభించి సమాజంలోని సమస్యలను పరిష్కరించడంలో ముందడుగు వేసింది.

స్ప్రింగ్ ఫెస్ట్ యొక్క ప్రధాన ఆకర్షణ స్టార్ నైట్స్. శాన్, సునిధి చౌహాన్, విశాల్-షేఖర్, కింగ్, న్యూక్లియా, ఫర్హాన్ అక్తర్, అమిత్ త్రివేది వంటి ప్రఖ్యాత గాయకులు మరియు అంతర్జాతీయ బ్యాండ్లతో ఇంతకుముందు స్ప్రింగ్ ఫెస్ట్ విజయవంతమైన ప్రదర్శనలు జరిపింది. ఈ సాంస్కృతిక పండుగను మిస్ కావడం మీకో పెద్ద నష్టమే అవుతుంది.

మరిన్ని వివరాల కోసం www.springfest.in వెబ్‌సైట్‌ను లేదా స్ప్రింగ్ ఫెస్ట్ ఫేస్‌బుక్ పేజీని సందర్శించండి.

సాంకేతిక విద్యార్థుల జింఖానా
భారతీయ సాంకేతిక సంస్థ, ఖరగ్‌పూర్
ఖరగ్‌పూర్ - 721302
www.springfest.in
+91 94915 55446:

# పోటీతత్వంతోనే విజయాలు సొంతం

## మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి




మనకొండూర్, జనవరి 01 ( వాయిస్ టుడే): పోటీ తత్వంతో ఆడినప్పుడే క్రీడల్లో విజయాలను సొంతం చేసుకోవచ్చని మానకొండూర్ శాసనసభ్యుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.బెజ్జంకి మండల కేంద్రంలో బెజ్జంకి క్రికెట్ అసోసియేషన్ (బీసీఏ) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న 47వ ఉమ్మడి జిల్లా స్థాయి ఎమ్మెల్యే క్రికెట్ టోర్నమెంట్ ను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ యువత విద్యతో పాటు క్రీడా రంగంలో రాణించాలన్నారు. నైపుణ్యాన్ని పెంచుకోవడం ద్వారా క్రీడల్లో సత్తా చాటవచ్చన్నారు. గ్రామీణ ప్రాంత యువకులు క్రికెట్ లో చక్కటి ప్రదర్శన ద్వారా గ్రామస్థాయి నుంచి జాతీయ స్థాయికి ఎదగాలని, తద్వారా మానకొండూర్ నియోజకవర్గానికి పేరు తెచ్చే విధంగా కృషి చేయాలని కోరారు. క్రీడల్లో గెలుపు ఓటములు సహజమేనని, ఓటమి గెలుపునకు నాంది కావాలన్నారు. 47 సంవత్సరాలుగా నిర్విరోధంగా క్రికెట్ టోర్నమెంట్లు నిర్వహించడం గొప్ప విషయమని నిర్వాహకులను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బెజ్జంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి,ఏఎంసీ వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి,వర్కింగ్ ప్రెసిడెంట్ అక్కరవేణి పోచయ్య ముదిరాజ్,యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి శరత్ కుమార్, లక్ష్మీనరసింహస్వామి ఆలయ చైర్మన్ జెల్ల ప్రభాకర్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సందీప్,పార్టీ నాయకులు చెప్యాల శ్రీనివాస్, పర్శ సంతోష్, ఎండీ జహంగీర్ పాల్గొన్నారు.



## సెప్టిక్ ట్యాంక్‌లో పడి వాచ్ మెన్ మృతి

హనుమకొండ జిల్లా, వాయిస్ టుడే: ప్రమాదవశాత్తూ సెప్టిక్ ట్యాంక్ లో పడి వాచ్ మెన్ మృతిచెందిన ఘటన బుధవారం హనుమకొండ జిల్లా కాజీపేట మండలం భట్టుపల్లి లో జరిగింది. మడికొండ పోలీస్ స్టేషన్ సి.ఐ పుల్యాల కిషన్ తెలిపిన వివరాల ప్రకారం ములుగు జిల్లా జంగాలపల్లి గ్రామానికి చెందిన కేతిరి ఉప్పలయ్య కొద్దిసంవత్సరాలు క్రితం తన భార్య చనిపోగా హనుమకొండలో కూలీపని చేస్తున్న క్రమంలో కొద్దిరోజులుగా కాజీపేట భట్టుపల్లి లో తనకు తెలిసిన వారైన బండారి మనోజ్ కుమార్ కు చెందిన నూతన గృహనిర్మాణానికి వాచ్ మెన్ గా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలో మంగళవారం రాత్రి ఉప్పలయ్య ప్రమాదవశాత్తు అదే ఇంటికి సంబంధించిన సెప్టిక్ ట్యాంక్ లో పడిపోయాడు. ఇంటి యజమాని మనోజ్ కుమార్ ఎప్పటిలాగే బుధవారం తెల్లవారుజామున కూడా వాచ్ మెన్ ఉప్పలయ్యకు పలుమార్లు ఫోన్ చేయగా ఉప్పలయ్య ఫోన్ ఎత్తకపోవడంతో ఏం జరిగిందో తెలుకుందామని ఇంటి యజమాని మనోజ్ కుమార్ వచ్చిచూడగా వాచ్ మెన్ ఉప్పలయ్య సెప్టిక్ ట్యాంక్ లో శవమై కనిపించడంతో చిన్నకూతురు పాలకుర్తి స్వప్న కు జరిగిన విషయం తెలియజేయడంతో హుటాహుటిన ఘటన స్థలానికి చేరుకొని తండ్రి మృతదేహాన్ని చూసి బోరున విలపించింది. తన తండ్రి ఉప్పలయ్య ప్రమాదవశాత్తూ సెప్టిక్ ట్యాంక్ లో పడి చనిపోయాడని, ఎలాంటి అనుమానం లేదని లిఖితపూర్వకంగా ఇవ్వడంతో పంచనామా చేసి శవాన్ని ఎంజిఎం మార్చురికి తరించామని సి.ఐ పుల్యాల కిషన్ తెలియజేశారు.



## కాంగ్రెస్ నాయకులు జన్మదిన సందర్భంగా పేదలకు చీరలు పంపిణీ..

వరంగల్ ( వాయిస్ టుడే ) డిసెంబర్ 01: చరిత్రకు నిలయమైన వరంగల్ నగర నడిమధ్యన గోవిందాద్రి కొండపై స్వయంభుగా వెలసిన శ్రీదేవి భూదేవి నీలాదేవి సతీ సమీతునైన శ్రీ గోవిందరాజ స్వామి దివ్య సన్నిధానన్ని ప్రముఖ కాంగ్రెస్ నాయకులు గోపాల నవీన్ రాజు తన జన్మదిన%శీ% సందర్భంగా బుధవారం నాడు దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్బంగా శ్రీ గోవిందరాజస్వామి ప్రధానార్చకులు వారియోగుల శ్రీనివాస స్వామి అయన కు మంగళ వాయిద్యాలతో పూర్ణకుంభ స్వాగతం పలికి స్వామివారి దివ్య శుభాశీస్సులు అందించడం జరిగినది. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు అయన ను గజమాలతో ఘనంగా సత్కరించరు. ఈ సందర్బంగా కాంగ్రెస్ నాయకులు,అభిమానుల సమక్షంలో అయన కేక్ కట్ చేసి, పేదవారికి చీరల ను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో ఆలయ అర్చకులు టీ. నరసింహస్వామి, వరయోగుల లక్ష్మణ స్వామి, వర యోగుల అరుణ్ కుమార్,వర యోగుల ప్రసాద్,వెంకటేశ్వర్లు, సంతోష్,మురలీకృష్ణ, మరియు రాష్ట్ర పీసీసీ కార్యదర్శి మీసాల ప్రకాష్, మాజీ కార్పొరేటర్ జారితి రమేష్, 35వ డివిజన్ కార్పొరేటర్ సోమిశెట్టి ప్రవీణ్, రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ బాష్పాక సదానందం. జారితి శ్రీనివాస్. జారతి వెంకటేశ్వర్లు లతోపాటు పెద్ద ఎత్తున అభిమానులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల సర్వేను వేగవంతంగా పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్ ( వాయిస్ టుడే ) జనవరి 01 : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అధికారులకు ఆదేశించారు. బుధవారం నాడు సంగెం మండలం పల్లరుగూడ గ్రామంలో, చెన్నారావుపేట మండలంలోని చెన్నారావుపేట, జీడిగడ్డ తండా, కొనాపురం గ్రామాల్లో నర్సంపేట మండలంలోని మహేశ్వరం గ్రామాల్లో కొనసాగుతున్న ఇందిరమ్మ ఇళ్ల సర్వేను కలెక్టర్ క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేశారు. ఈ సందర్భంగా సర్వే సిబ్బందితో ఆమె మాట్లాడారు. యాప్ లో ఏమైనా సమస్యలు వస్తున్నాయా ? అని వారి నీ అడిగారు. యాప్ లోని కాలాంశాల ప్రకారం వివరాలను నమోదు చేస్తున్నారా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు జిల్లా మొత్తానికి 79 శాతం సర్వే నమోదైందని, సర్వే పూర్తయిన గ్రామాల సిబ్బందిని సర్వే పూర్తికాని గ్రామాలకు పంపి సర్వేను వేగంగా చేపట్టి గురువారం సాయంత్రం నాటికి ఎట్టిపరిస్థితుల్లోనూ వంద శాతం పూర్తి కావాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా పరిషత్తు సీఈఓ రామిరెడ్డి, ఎంపిడిఓ లు, తహసీల్దార్లు, సర్వే సిబ్బంది తదితరులు ఉన్నారు.



## కొత్తకొండ శ్రీ వీరభద్రుని ఆలయంలో ముఖ్య అర్చకనిగా గుడ్ల శ్రీకాంత్

భీమదేవరపల్లి, జనవరి1 (వాయిస్ టుడే ) : హనుమకొండ జిల్లా, భీమదేవరపల్లి మండలం, కొత్తకొండ గ్రామంలోని శ్రీవీరభద్ర స్వామి దేవస్థానంకార్యనిర్వాణాధికారి కార్యాలయంలో పి. కిషన్ రావు బుధవారం రోజున దేవాదాయ, ధర్మాదాయ కమిషనర్ శ్రీ వీరభద్ర దేవస్థాన ఉద్యోగాల ఉత్తర్వుల పత్రాన్ని తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా, బి.సి సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సహకారంతో దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉన్నత అధికారుల ఉద్యోగ ఉత్తర్వుల నియమిత పత్రాన్ని కొత్తకొండ శ్రీవీరభద్ర స్వామి దేవస్థానం కార్యాలయంలో హుస్నాబాద్ పట్టణానికి చెందిన తాళ్లపల్లి అనూష ను ఆలయ కంప్యూటర్ ఆపరేటర్ ఉద్యోగములో, దేవస్థానంలో అర్చకునిగా పనిచేయుచున్న గుడ్ల శ్రీకాంత్ ను ఆలయ ప్రధాన అర్చకులుగా పదవి,బాధ్యతలు అప్పగించినట్లుగా ఉత్తర్వుల పత్రాన్ని ఈ.వో కిషన్ రావు తాళ్లపల్లి అనూష కు, అర్చకుడు గుడ్ల శ్రీకాంత్ కి ఉత్తర్వుల నియమిత పత్రాన్ని అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు రాజయ్య,ముఖ్య అర్చకులు రాంబాబు, అర్చకులు రమేష్,సందీప్ శర్మ,వినయ్ శర్మ, వీరభద్రయ్య,శ్రవణ్ కుమార్, శరత్ చంద్ర, శివకుమార్, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు

## నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి

జగిత్యాల్ వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి జనవరి 1: ఈ సందర్భంగా మాట్లాడతూ.. నూతన సంవత్సరం లో ప్రజలు అందరూ సుఖ,సంతోషాలతో వర్ధిల్లాలని, తెలంగాణ రాష్ట్రము అభివృద్ధి పథం లో అగ్ర భాగన ఉండే విధంగా కాంగ్రెస్ పాలన ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమం లో పట్టణ అధ్యక్షులు కొత్త మోహన్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి. విజయలక్ష్మి, దేవేందర్ రెడ్డి, పీసీసీ కార్యదర్శి బండ శంకర్,మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కల్లేపల్లి దుర్గయ్య, నాయకులు గాజుల రాజేందర్, రమేష్ రావు, మున్నా,నేహాల్,రఘు వీర్ గౌడ్, బొల్లి శేఖర్,మహంకాళి,ం ాజన్న,షకీల్, రాజేందర్, షాకీర్,రాము,ఆశీఫ్, రాకేష్,తదితరులు పాల్గొన్నారు.





## మన్మోహన్ సింగ్ సేవలు మరువలేనివి

వాయిస్ టుడే తొర్రూర్ జనవరి 1: భారత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ దేశానికి చేసిన సేవలు మరువలేనివని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్ కొనియాడారు. బుధవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి, ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆదేశానుసారం మాజీ ప్రధాని మనోహన్ సింగ్ కు ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సుంచు సంతోష్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో మన్మోహన్ సింగ్ పాత్ర కీలకమన్నారు.ఆయన ప్రధానిగా ఉన్న సమయంలోనే విద్యా హక్కు చట్టం, సమాచార హక్కు చట్టం, ఆహార భద్రత చట్టం, ఉపాధి హామీ వంటి ఎన్నో చట్టాలు వచ్చాయన్నారు. ఆర్థిక మంత్రిగా ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చి దేశ ప్రగతికి బాటలు వేసి నా వ్యక్తి మన్మోహన్ సింగ్ అని అన్నారు. అలాంటి గొప్ప వ్యక్తికి భారతరత్న ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, ఏఎంసీ డైరెక్టర్ కందాడి అచ్చిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు పెదగాని సోమయ్య,హనుమాండ్ల నరేందర్ రెడ్డి,ధరావత్ సోమన్న,విసంపల్లి బాలకృష్ణ,వెన్నెం సోమిరెడ్డి, వెంకట్ రెడ్డి,ఇమ్మడి శ్రీనివాస్,గూడెల్లి రామచంద్రయ్య, నడిగడ్డ మధు, సురేందర్, వెంకన్న నాయక్,మేగ్య నాయక్,గోపి నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## తొర్రూరు డిపోలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు

వాయిస్ టుడే తొర్రూర్ జనవరి 1: తొర్రూర్ డిపో గ్యారేజ్ ఆవరణంలో డిపో మేనేజర్ పద్మావతి అధ్యక్షతన జాతీయ రోడ్డు భద్రత వాసోత్సవాలను జరుపుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతులుగా మహబాద్ సాయిచరణ్ గారు,వెంకట్ రెడ్డి పాల్గొని జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాలను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ జనవరి మాసంలో ఉదయం పొగ మంచు ఎక్కువగా కురుస్తున్నందున డ్రైవర్లు వాహనాలను ఏలాంటి యాక్సిడెంట్లు కాకుండా జాగ్రత్తగా నడపాలన్నారు.. ప్రతి ఒక్కరూ టూవీలర్ నడిపే సమయంలో హెల్మెట్ తప్పనిసరిగా వాడాలన్నారు . అదేవిధంగాడిఎం పద్మావతి మాట్లాడుతూ ప్రతి ఒక్క ఉద్యోగి రోడ్ సేఫ్టీ పాటిస్తూ ఓపికతో జాగ్రత్తగా తమ యొక్క విధులను నిర్వర్తించాలన్నారు, ఉద్యోగులు యోగా చేస్తూ యోగా చేస్తూ తమ యొక్క ఆరోగ్యాలను కాపాడుకొని విధులు సక్రమంగా నిర్వర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్, రజిత రెడ్డి, గోపాల్ రెడ్డి, లు, సూపర్వైజర్లు, మెకానిక్ లు పాల్గొన్నారు



## నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్న దివ్యాంగులు

వరంగల్ ( వాయిస్ టుడే ) జనవరి 01: నవ తెలంగాణ రాష్ట్ర వికలాంగుల ఫోరం ఆధ్వర్యంలో బుధవారం నాడు వరంగల్ నగరం లోని యం జి యం సెంటర్ లో జిల్లా లోని దివ్యాంగులు నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్నారు.

కార్యక్రమం లో నవ తెలంగాణ వికలాంగుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు యం. డి అజీమ్ జిల్లాలోని దివ్యాంగులందరి సమక్షంలో కేక్ కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు అజీమ్ మాట్లాడుతూ తెలంగాణలోని దివ్యాంగులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపడం జరిగింది. అనంతరం జిల్లాలోని దివ్యాంగుల సమస్యలపై అయన మాట్లాడడం జరిగింది. జిల్లాలోని దివ్యాంగులకు ఏ సమస్య వచ్చినా రాష్ట్ర కమిటీ తరపున వారికి అండగా ఉండి సహాయ సహకారాలు అందిస్తామనీ అయన అన్నారు . ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మండల వేణుగోపాల్, బండి చక్రపాణి, గై సతీష్,బత్తిని రాజు,రచ్చ శ్రీధర్,నీలం రాజు, యం డి సాదిక్,చెన్నూరి మహేష్, దీకొండ సాయిరామ్, పోరండ్ల సంపత్,ఆడేపు స్వప్న, తదితరులు పాల్గొన్నారు.



## అయ్యప్ప సేవ పరపతి సంఘం జమ ఖర్చుల వివరాలు వెల్లడి..

వరంగల్ ( వాయిస్ టుడే ) జనవరి 01: గ్రేటర్ వరంగల్ 42, వ డివిజన్ రంగసాయపేటలోని అయ్యప్ప సేవా పరపతి సంఘం జమా ఖర్చుల వివరాల ను ఆ సంఘం అధ్యక్షులు యోగ నంద్ బుధవారం నాడు వెల్లడించారు. గత నెల 16న అత్యంత వైభవంగా నిర్వహించిన అయ్యప్ప మహా పడిపూజకు అన్నదానము నగదు వస్తురూపమైన దాతల ద్వారా వచ్చిన నిధుల గురించి యోగానంద్ వివరించారు. మొత్తం రూపాయలు దాతల ద్వారా 1,05,636 రూపాయలు వచ్చాయని అయితే ఖర్చులు 1,26, 356 రూపాయలు అయినట్లు తెలిపారు. ఇంకా 20,720 రూపాయలు సంఘం నుండి అదనంగా ఖర్చు చేసినట్లు యోగానంద్ పేర్కొన్నారు. పారదర్శకంగా జామా ఖర్చుల వివరాలు వెల్లడించినట్లు అయన వివరించారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప సేవాపరపతి సంఘం అధ్యక్షులు కొల్లూరి యోగానంద్, కోశాధికారి అనుమాండ్ల రమేష్, కార్యదర్శి బజ్జూరి వీరేశం, కార్యవర్గ సభ్యులు కత్తి ఎల్లా గౌడ్, పోశాల మల్లికార్జున్ తోపాటు సోమ మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

వాయిస్ టుడే

హైదరాబాద్
గురువారం, 2 జనవరి 2025

## జగిత్యాల్ జిల్లా పరిధిలో సిటీ పోలీస్ యాక్ట్ అమలు

### జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్



జగిత్యాల్ వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి జనవరి 1: జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల జనవరి 1వ తేది నుండి 31 వరకు పాటు జిల్లా వ్యాప్తంగా పోలీసు యాక్ట్ అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ అశోక్ తెలిపారు. దీని ప్రకారం పోలీసు అధికారుల అనుమతి లేకుండా ఎలాంటి ధర్నాలు,రాస్తా రోకోలు, నిరసనలు, ర్యాలీలు,పబ్లిక్ మీటింగ్ లు, సభలు,సమావేశాలు నిర్వహించరాదని శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా మరియు ప్రభుత్వ ఆస్తులకు నష్టం కల్గించే చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేపట్టరాదని ఎస్పీ సూచించారు. కాబట్టి జిల్లా ప్రజలు పోలీసు కి ఇట్టి విషయంలో సహకరించాలని శాంతిభద్రతల పరిరక్షణ కు నిరంతరం శ్రమిస్తున్న పోలీసులకు అన్ని వర్గాల ప్రజలు సహకారం అందించాలని సూచించారు.



## 2 కోట్ల రూపాయలతో చేపట్టిన అర్బన్ ఫారెస్ట్ పార్క్ అభివృద్ధి

జగిత్యాల్ వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి జనవరి 1: జగిత్యాల్ జిల్లా అర్బన్ మం.అంబారీపేట్ గ్రామ ఫారెస్ట్ లో నగర్ వన్ యోజన కార్యక్రమంలో 2 కోట్ల రూపాయలతో చేపట్టిన అర్బన్ ఫారెస్ట్ పార్క్ అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్, డి ఎఫ్ ఓ రవి ప్రసాద్,మున్సిపల్ ఛైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మన్,వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, పాక్స్ చైర్మన్ ఏనుగు మల్లారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణం,అచ్యుత రావు, కౌన్సిలర్ లు బద్దం లత జగన్, కోలగాని ప్రేమలత సత్యం, కూతురు రాజేష్,తోట మల్లికార్జున్,కోరే గంగమల్లు,అల్లే గంగాసాగర్,కో ఆప్షన్ సభ్యులు, ఎఫ్ ఆర్ ఓ పద్మ రావు, డి ఆర్ ఓ శ్రీనివాస్, నాయకులు దాసరి ప్రవీణ్, రామ్మోహన్ రావు, కత్రోజ్ గిరి,మహేష్,కూతురు శేఖర్,చి మనోహర్,జంగిలి శశి, భూమయ్య,శ్రీనివాస్ రావు,లవంగ శ్రీనివాస్,మల్లేష్,అంజి రెడ్డి,భాస్కర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా చీకటి కార్తీక్



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జనవరి 1: ఇటీవల జరిగిన యువజన కాంగ్రెస్ ఎన్నికలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా చీకటి కార్తీక్ గెలుపొందారు. భద్రాద్రి కొత్తగూడెం యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనకు వెన్నుదన్నుగా ఓట్లు వేసి గెలిపించిన యువతకు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు, నాయకులకు, శ్రేయోభిలాషులకు, స్నేహితలకు, హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. జిల్లా యువతకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడం కోసం తనవంతు కృషి చేస్తానని తెలిపారు. జిల్లా పరిధిలో ప్రభుత్వ పథకాలు అర్హులందరికీ అందేందుకు ప్రయత్నిస్తామని, ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. సామాన్యుడి సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని చీకటి కార్తీక్ తెలిపారు.



## యువజన కాంగ్రెస్‌ను క్షేత్రస్థాయిలో బలోపేతం చేయాలి

### రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ళ మురళి

### జిల్లా ఐవైసీ అధ్యక్షులు కార్తీక్‌కు ఘన సన్మానం

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జనవరి 1 : యువజన కాంగ్రెస్ విభాగాన్ని జిల్లాలో మరింత పటిష్టంగా చేయాలని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ళ మురళి అన్నారు. జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా ఎన్నికైన చీకటి కార్తీక్ ను జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ కార్యాలయంలో ఆళ్ళ మురళి ఆధ్వర్యంలో పలువురు నాయకులు ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీలో యువజన విభాగానికి ప్రత్యేక ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఇప్పటి చాలా మంది జాతీయ, రాష్ట్రస్థాయి నాయకులు ఒక్కప్పుడూ యువజన కాంగ్రెస్ లో పనిచేసిన వారేనని అన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు ధ్యేయంగా యువజన విభాగం నాయకులు, కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని కోరారు. నాగేంద్ర త్రివేది, కేకే శ్రీను, బాలిశెట్టి సుందర్ రాజు, మసూద్, సుందర్ లాల్ కోరి, బాల పాసి, వాణి రెడ్డి, సత్తి రెడ్డి, వెంకటేశ్వర్లు, సాయి, కూరపటి రాజేష్ తదితరులు ఉన్నారు.

## ముఖ్యమంత్రిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేష్

కరీంనగర్, జనవరి 01 ( వాయిస్ టుడే): ఆంగ్ల నూతన సంవత్సర సందర్భంగా కరీంనగర్ జిల్లా గ్రంథాలయ చైర్మన్ సత్తు మల్లేష్ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేయాలని కోరారు.



# సామాన్య రైతుల ప్లాట్లలో నుండి 100 ఫీట్ల రోడ్డు వేయడం దౌర్జన్యం

### ప్రభుత్వ అవసరాలకు ప్రభుత్వ భూమిని తీసుకోరు

### సామాన్య రైతులవి భూములు తీసుకోవడం మాత్రం ప్రభుత్వానికి చెల్లుతుందా

### తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి

కామారెడ్డి వాయిస్ టుడే జనవరి 1: సామాన్య రైతుల భూములను రోడ్ల పేరుతో ప్రభుత్వం బడా బాబులు లాక్కోవడం దౌర్జన్యమే అవుతుందని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి మోతి రామ్ నాయక్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాత్రికి రాత్రే రైతులకు తెలియకుండా వారి భూములలో రోడ్లు వేయడం పెద్ద తప్పు అన్నారు. బుధవారం రైతు సంఘాల నాయకులు పేదల రైతు పొలాల నుండి దౌర్జన్యంగా వేసిన భూమి ప్రాంతాన్ని సందర్శించామన్నారు. బడా బాబుల వెంచర్ కోసం వాళ్ళ లాభర్జన కోసం రైతులకు సమాచారం లేకుండా వంద ఫీట్ల రోడ్లు వేయడం ప్రభుత్వ అధికారులు బడా బాబులకు కొమ్ము కాయడమే తప్ప మరొకటి ఉండదని అన్నారు. సుమారు 50 మంది సామాన్య రైతులు ఈ రోడ్డు వల్ల నష్టపోతున్నారని అన్నారు. వాళ్లకు నష్ట పరిహారం ఇవ్వకుండా బెదిరింపులతో రోడ్లు వేస్తే తెలంగాణ రైతు సంఘం చూస్తూ ఊరుకోదని



వాళ్లకు అండంగా నిలుస్తామని అన్నారు. ప్రభుత్వం ప్రభుత్వ అవసరం కోసం దోమకొండ మండలం బిబిపేట మండలం మధ్యలో గల పాల్వంచ నుండి జనగామ కు వెళ్లే రోడ్డును వెడల్పు చేసే క్రమంలో గత నాలుగు ఐదు సంవత్సరాలుగా అటవీశాఖ అధికారులు ఒప్పుకోవడం లేదని నేపథంతో 600 మీటర్ల వరకు రోడ్డు వెడల్పు పనులు ఆగిపోయాయని తద్వారా అక్కడ ప్రయాణికులకు ఇబ్బంది కలుగుతున్న ప్రభుత్వ అధికారులు కానీ బడా బాబులు గాని పట్టించుకోవడం లేదన్నారు. అలాంటిది ఈ ప్రాంతంలో వెంచర్ వేస్తున్న బడా బాబుల కోసం వారికి ప్రభుత్వ అధికారులు సహకరిస్తూ పేదల భూముల నుండి రోడ్లు వేయడానికి అక్రమంగా వారి భూములను కబ్జా చేస్తున్నారన్నారు. రైతులతో చర్చించకుండా మొండిగా వ్యవహరిస్తే రైతు సంఘాలు రైతులను ఏకం చేసి కలెక్టర్ కార్యాలయం ను ముట్టడిస్తామని హెచ్చరిస్తున్నామన్నారు.

ఈ రోడ్డు విషయంలో ఇంతకుముందే అనేక పోరాటాలు జరిగినయని వీటిపై ఎమ్మెల్యే కూడా గెలిచారని అటువంటిది ఆ ఎమ్మెల్యే మర్చిపోకూడదని అన్నారు. ఎప్పటికీ రైతు సంఘాలు రైతు వెంట ఉంటుందని ప్రభుత్వాధికారులు కాంట్రాక్టర్లు గుర్తించాలని అన్నారు. అక్కడ గజాన 12,000 నుండి 14,000 వరకు నడుస్తుంది కానీ రైతులకు రెండు నుంచి మూడు వేలు ఇస్తామని అనడం మంచిది కాదని అన్నారు. బడా బాబులు వాడే వారి వెంచర్లలో కోట్ల రూపాయల లాభాన్ని ఆశించి వెంచర్లు వేస్తున్నారని అలాంటిది రైతులకు నష్టపరిహారం ఇస్తే వారికి వచ్చే నష్టమేమిటన్నారు. వెంటనే ప్రభుత్వం కాంట్రాక్టర్ల, ప్రజాప్రతినిధుల, రైతుల సమస్యలను గుర్తించి వాళ్ళ బాధలను గుర్తించి వాళ్లతో చర్చించి ఆల భూముల రోడ్డు తీస్తే మంచిది కాదు మేము చెప్పింది వేదం అనుకుంటే మాత్రం తెలంగాణ రైతు సంఘం ఇతర సంఘాలను కూడగట్టుకుని పోరాటాలు మరింత ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు జిల్లా నాయకులు ప్రకాష్ నాయక్, రాజేందర్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ కురుమ సంఘం అడ్ హక్ కమిటి ఎన్నిక





కరీంనగర్, జనవరి 01 ( వాయిస్ టుడే): తెలంగాణ రాష్ట్ర కురుమ సంఘం కరీంనగర్ జిల్లా అడహాక్ కమిటి సమావేశము కరీంనగర్ ఐ టి టవర్ ప్రక్కన గల జిల్లా కురుమ సంఘం భవనములో రాష్ట్ర కార్యదర్శి ఎల్కపెల్లి లచ్చయ్య కురుమ అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశములో రాష్ట్ర అధ్యక్షులు ఎమ్మెల్సీ యెగ్గె మల్లేశం అనుమతితో అడహాక్ కమిటి జిల్లా అధ్యక్షులుగా కడారి అయిలయ్య కురుమ, ప్రధాన కార్యదర్శిగా కర్రె రాజు కురుమను ఏకగ్రీవముగా ఎన్నుకున్నారు. ఈ సమావేశములో రాష్ట్ర ఉపాధ్యక్షులు బీర్ల బీరయ్య కురుమ, జిల్లా సలహాదారులు చెట్కూరి రాములు కురుమ, జిల్లా ఉపాధ్యక్షులు కర్రె ప్రవీణ్ కుమార్ కురుమ, యేగుర్ల అశోక్ కురుమ, జల్లా జాయింట్ సెక్రటరీ ఎగిత రవిందర్ కురుమ, జిల్లా సహాయ కార్యదర్శులు మేకల నర్సయ్య కురుమ, జూలపెల్లి రఘునందన్ కురుమ, కోశాధికారి ఎనుగుల కొమురయ్య కురుమ, జిల్లా కార్యవర్గ సభ్యులు పోలె గట్టయ్య కురుమ, బైరి మల్లయ్య కురుమ, నీల పద్మ – కుమారస్వామి కురుమ, పెద్ది రజిత – భీమ రాజ్ కురుమ పాల్గొన్నారు. ఇందుకు సహకరించిన వారందరికి అధ్యక్షలు ప్రధాన కార్యదర్శి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ముదిరాజ్ సంఘం నూతన అధ్యక్షుగా దుబ్బాక ప్రసాద్



కామారెడ్డి వాయిస్ టుడే జనవరి 1: కామారెడ్డి పిట్లవాడ ముదిరాజ్ సంఘము నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులుగా దుబ్బాక ప్రసాద్ ముదిరాజ్ ప్రధాన కార్యదర్శిగా పిట్ల భాస్కర్,ఉపాధ్యక్షులు పిట్ల శ్రీనివాస్, ఉపకార్యదర్శిగా కూన సంతోష్, కోశాధికారిగా పిట్ల లక్ష్మణ్, సలహాదారులు పిట్ల బాలయ్య, బాలరాజు దుబ్బాక రాములు,పెద్ద లక్ష్మణ్, దాదేబాలరాజ్ సమాచార కార్యకర్త కూన శ్రీనివాస్ ను ఎన్నుకోవడం జరిగింది.

## కామారెడ్డి సబ్ డివిజన్ ఏఎస్పి బాధ్యతల స్వీకరణ



కామారెడ్డి వాయిస్ టుడే జనవరి 1: కామారెడ్డి సబ్ డివిజన్ ఏ ఎస్పీగా చైతన్య రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం డివిజన్లోని సిఐలు, ఎస్ఐలతో ఆమె సమావేశమయ్యారు. పెండింగ్ కేసుల వివరాలు, పోలీస్ అధికారుల పనితీరు, కొత్త ఏడాదిలో చేయాల్సిన పనుల గురించి చర్చించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని సూచించారు.

## భద్రాచలంలో అంగరంగ వైభవంగా ముక్కోటి అధ్యయనోత్సవాలు

### అలరిస్తున్న సాంస్కృతిక కార్యక్రమాలు

### సుదూర తీరాల నుంచి తరలివస్తున్న కళాకారులు




భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జనవరి 1 : భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ఆధ్వర్యంలో శ్రీ వైకుంఠ ఏకాదశి మహోత్సవాలలో భాగంగా కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అంగరంగ వైభవంగా కనులు విందుగా ఉన్నాయి. అందులో భాగంగా కుమారి గుమ్మలూరి సాయి నందిని, భద్రాచలం, ప్రదర్శన ప్రేక్షకులను బాగా ఆకట్టుకుంది. భామాకలాపం లో "భామనే సత్యభామనే " అంటూ నందిని చేసిన కూచిపూడి నృత్యం చూపరులను కట్టిపడేసింది.

అదేవిధంగా సహచర తోటి కళాకారిణి అక్షయ చంద్ర తో కలిసి నందిని చేసిన మరో నృత్యం దశావతారాలులో వీరిద్దరి అభినయం ప్రేక్షకుల ప్రశంసలు అందుకుంది. వీరి గురువు అయినటువంటి తామరపల్లి జయప్రద కూచిపూడి నృత్య బృందం చాలా చోట్ల ప్రదర్శనలు చేస్తున్నట్లు తెలిపారు. గతంలో అఖిల్ నటరాజం ఆంతార్ సాంస్కృతిక్ సంఘ్, మెంబెర్ ఆఫ్ ది ఇంటర్నేషనల్ డాన్స్ కౌన్సిల్ సీఐడి, పారిస్-ఫ్రాన్స్ వారు నిర్వహించిన వరల్డ్ డాన్సర్స్ ఆన్లైన్ ఇంటర్నేషనల్ కాంటెస్ట్ లో కుమారి గుమ్మలూరి సాయినందిని కి కూచిపూడి జూనియర్ విభాగంలో 2 వ ప్రైజ్ సాధించినట్లు తెలిపారు. ముందు ముందు మరింతమందిని కూచిపూడి నృత్యం అభినయించేలా శిక్షణ ఇస్తున్నట్లు గురువు జయప్రద తెలిపారు. కూచిపూడి నృత్యం ప్రదర్శన అనంతరం దేవస్థానం అర్చకులు, నిర్వాహకులు పాల్గొన్న వారికి సర్టిఫికెట్, దేవస్థానం లడ్డూలు బహుకరించారు.

## ప్రభుత్వ పథకాలను సమర్ధవంతంగా అమలు చేద్దాం: కలెక్టర్ పి. ప్రశాంతి

రాజమహేంద్రవరం, జనవరి 1 (వాయిస్ టుడే ప్రతినిధి): ప్రభుత్వ ప్రాధాన్యతా కార్యక్రమాలను, ప్రజా ప్రయోజన పథకాలను అమలు చేయడంలో నూతనోత్సాహంతో పని చెయ్యాలని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి పేర్కొన్నారు.స్థానిక కలెక్టర్ ఛాంబర్ లో కలెక్టరు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఎన్నో సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు అమలు చేస్తుందని వాటిని విజయవంతంగా ప్రజలకి చేరవేయడం లో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని కోరారు. నూతన సంవత్సర దినోత్సవ స్ఫూర్తితో సమిష్టిగా జిల్లాను అగ్రస్థానంలో నిలిపేలా అడుగులు వేద్దాం అన్నారు.నూతన సంవత్సర సందర్భంగా కలెక్టర్ ను జాయింట్ కలెక్టర్ ఎస్ చిన్న రాముడు, మునిసిపల్ కమిషనర్ కేతన గార్గ్, ఆర్డీఓ లు ఆర్ కృష్ణ నాయక్, రాణి సుస్మిత, ఇతర శాఖల అధికారులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి చెందిన కారణంగా సంతాప దినాలు నేపథ్యంలో ఆడంబరాలకు దూరంగా నూతన సంవత్సర కార్యక్రమాన్ని నిర్వహించారు.



# పరిమిత వేగంతో సురక్షిత ప్రయాణం చేయండి

### MVI వెంకట పుల్లయ్య

భద్రాచలం, జనవరి 01 (వాయిస్ టు డే). పరిమితి వేగం తో సురక్షిత ప్రయాణాలు చేయాలనీ, ఇందుకు ట్రాపిక్ నియమాలు పాటించాలని భద్రాచలం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ (ఎంవి ఐ) సంఘం వెంకట పుల్లయ్య సూచించారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం సందర్భంగా ఆర్టిసి బస్ డిపో ఆవరణ లో బుధవారం డిపో మేనేజర్ తిరుపతి అధ్యక్షత న ట్రాఫిక్ నియమావళి పై సదస్సు నిర్వహించారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం ప్రారంభ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా వెంకట పుల్లయ్య, ట్రాఫిక్ ఎస్ఐ మధు మాట్లాడుతూ ప్రమాదాలను నివారించడానికి తీసుకోవలసిన కొన్ని రహదారి భద్రతా నియమాలను వివరించారు. రహదారి ప్రమాదాలు నివారణ కు పలు సూచనలు చేశారు.

మద్యం సేవించి డ్రైవ్ చేయవద్దనీ, తప్పకుండా హెల్మెట్ ధరించవలెనని, లేన్ లను మార్చేటప్పుడు, మలుపులు



చేసేటప్పుడు మీ టర్న్ సిగ్నల్ లను ఉపయోగించాలని వారు పేర్కొన్నారు. బ్రేక్ లు, టైర్లు, లైట్లు ఇతర ముఖ్యమైన భాగాలను క్రమం తప్పకుండా తనిఖీ చేసుకోవాలని కోరారు. డ్రైవ్ చేసే ముందు ట్రాఫిక్ చట్టాలు, సంకేతాలు గురించి తెలుసుకోవాలనీ చెప్పారు.

ముఖ్యంగా పిల్లలు, పాదచారులు, సీనియర్ సిటిజన్ ల పట్ల జాగ్రత్తగా ఉండాలని కోరారు. వాగులు, వంతెనలు, కల్వర్టు లు దాటేటప్పుడు చాల జాగ్రత్తగా వుండాలని అన్నారు. ఓవర్ టేక్ చేసేపుడు జాగ్రత్తగా నడుపవలెనని పేర్కొన్నారు.

ఎట్టి పరిస్థితులలోనూ వాహనము నడిపేటప్పుడు ఫోన్ మాట్లాడటం గాని, ఇతరులతో సంభాషించడము గాని, ఒక చేతితో స్టీరింగ్ పట్టుకోవడము గాని చేయరాదని తెలిపారు.

రోడ్డుపై వెళ్తున్న పాదచారులను ఇతర జంతువులను గమనిస్తూ వాహనాన్ని నడుపవలెనని సూచించారు. వాహనాన్ని "సడన్ బ్రేక్" వేసి ఆపే ప్రయత్నము చేయకుండా, వేగ నియంత్రణ చేస్తూ నెమ్మదిగా ఆగేలా నిర్ధారించుకోవాలని అన్నారు. బయలుదేరే ముందు "వైపర్" హెడ్ లైట్లు, ఇండికేటర్ లైట్లు, హాండ్ బ్రేక్ సరిగా పనిచేస్తున్నట్లు సరి ర్ చూసుకోవాలని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం డిపో డ్రైవర్లు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# తాగుబోతులుగా మార్చి క్రైంరేట్ పెంచారు

## ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్



కామారెడ్డి వాయిస్ టుడే జనవరి 1: ఒక మహిళ అయి ఉండి లిక్కర్ వ్యాపారం చేసి అందరిని తాగుబోతులుగా మార్చి క్రైమ్ రేట్ పెంచారని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ వెల్ఫేర్ వర్గాల ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ ఒక ప్రకటనలో తెలిపారు. జైలుకుపోయి వచ్చిన నాయకులు క్రైమ్ రేట్ పెరిగిందని మీడియా సమావేశం పెట్టి చెబుతున్నారని ఎద్దేవా చేశారు. తాము గాలి మాటలు మాట్లాడమని అభివృద్ధి చేసి చూపిస్తామని తెలిపారు. ఈరోజు నిధులు తీసుకోవచ్చాం అభివృద్ధి చేసి చూపిస్తామని అన్నారు. నిజామాబాద్ ప్రజలందరికీ గుట్కా దందా చేసేవారు ఎవరో తెలుసని పేర్కొన్నారు. ఇసుక దందా, అక్రమ బియ్యం వ్యాపారం చేసేవారు ఏ పార్టీ వారో ప్రజలందరికీ తెలుసన్నారు. నిజామాబాద్ పట్టణ అభివృద్ధి కొరకు టీయూఎఫ్ఐడీసీ నిధులు 60 కోట్ల రూపాయలు ముఖ్యమంత్రి తో ప్రత్యేకంగా మాట్లాడి నిధులు మంజూరు చేయించానని తెలిపారు. పట్టణంలోని దాదాపు అన్ని డివిజన్లకు డ్రెయిన్, సీసీ రోడ్లు, కల్వర్టులు, పట్టణ అభివృద్ధి కోసం టీయూఎఫ్ఐడిసీ నిధులు మంజూరు చేయించానని తెలిపారు. తాను మాటలతో అభివృద్ధి చేయనని చేతలతో అభివృద్ధి చేసి చూపిస్తాని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఒక సంవత్సర కాలంలో 55 వేల ఉద్యోగాలు ఇచ్చిందని అన్నారు. ఇంకో 50,000 ఉద్యోగాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. బిజెపి నాయకులు మాటలు చెబుతారు గాని అభివృద్ధి చేయరని విమర్శించారు. ప్రధాని నరేంద్ర మోడీ సంవత్సరానికి 2కోట్ల ఉద్యోగాలు ఇస్తానని ఎన్ని ఇచ్చాడు ప్రతి ఖాతాలో 15 లక్షలు నల్లధనం వేస్తానని ఎంతమందికి వేశాడని ప్రశ్నించారు. దేశాన్ని దోపిడీ చేసి పారిపోయిన ఎగవేత దారులను దేశానికి తిరిగి తెప్పిస్తానని ఎంతమందిని తీసుకొచ్చాడని అన్నారు. దేశాన్ని దోచి ఆదాని, అంబానీలకు పెడుతున్నారని, ప్రపంచం మొత్తం అదాని డిఫాల్టర్ అంటుంటే నోరు ఎందుకు మెదపడం లేదని ప్రశ్నించారు. బిఆర్ఎస్ ప్రభుత్వం మిగులు రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రాన్నిగా మార్చి 8 లక్షల కోట్లు అప్పు చేసిందని అన్నారు. ఈ రోజు రైతులకు రుణమాఫీ కాలేదు అంటూ గగ్గోలు పెడుతున్నారని, మీరు అధికారంలో ఉన్నప్పుడు 10 సంవత్సరాల్లో రుణమాఫీ ఎంత చేశారని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఒకే దఫా రెండు లక్షల రుణమాఫీ చేసి 21వేల కోట్లు రైతులకు రుణమాఫీ చేసిందని మిగతా వారికి కూడా చేస్తామని తెలిపారు. సంక్రాంతి కి రైతు భరోసా కూడా అందజేస్తామని అన్నారు. ప్రభుత్వం నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసిందని తెలిపారు. రాష్ట్రం మొత్తం 25 లక్షల నిరుపేదలకు ఇల్లు అందిస్తామని అన్నారు. దానికోసం 12వేల 500 కోట్లు నిధులు విడుదల చేస్తున్నామని అన్నారు. దానికోసం ప్రత్యేకమైన యాప్ ను విడుదల చేసి దాంట్లోనే అందరూ అప్లై చేసు కోవాలని ఇందిరమ్మ ఇండ్లకు సర్వే కూడా మొదలుపెట్టామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని అన్నారు. ఆరు గ్యారెంటీల్లో అన్ని అమలు చేసాం ఎన్నికల్లో హామీ ఇచ్చిన దానికంటే ఎక్కువగానే అమలు చేసామని తెలిపారు.



## భక్తుల విడిది హాట్స్ నివాస గృహాలను సకాలం లో పూర్తి చేయాలి

### కలెక్టర్ జితేష్ వి పాటిల్

భద్రాచలం, జనవరి 01 (వాయిస్ టు డే ) : ముక్కోటి ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకొని పర్యాటకుల కోసం బసచేసే తాత్కాలిక విడిది హాట్స్ నివాస గృహాలు అనుకున్న సమయం కంటే ముందుగానే పూర్తి చేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అధికారులకు సూచించారు. బుధవారం నాడు గోదావరి కరకట్ట ఖాళీ ప్రదేశాలలో నిర్మాణం చేపడుతున్న పర్యాటకుల విడిది గృహాలను ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ తో కలిసి ఆయన పరిశీలించారు. గృహాలలో పర్యాటకులు బస చేయడానికి కల్పించవలసిన పరుపులు మరియు వారికి విడిదిలో కల్పించవలసిన భోజన సౌకర్యాలు గురించి అధికారులకు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రివర్ ఫెస్టివల్ 9వ తారీఖు నాడు ప్రారంభిస్తున్నందున దానికి సంబంధించిన అన్ని ఏర్పాట్లు ఆరో తారీకు లోగా పూర్తి చేసి రెండు రోజులు లాంచనంగా ట్రైలింగ్ నిర్వహించాలని, తొమ్మిదో తారీఖు నాడు పూర్తిస్థాయిలో సంబంధిత అధికారులు ఎవరికి అప్పగించిన పనులు సమన్వయంతో వచ్చే భక్తులకు తెలిసే విధంగా కార్యక్రమాలు రూపొందించుకొని ప్రారంభించాలని అన్నారు. విడిది చేసే గృహాలలో ట్రైబల్ వంటకాలు మాత్రమే సరఫరా చేయాలని, వ్యర్థాలు ఎక్కడపడితే అక్కడ పడ చేయకుండా డస్ట్ బిన్స్ ఏర్పాట్లు చేయాలని అలాగే కరకట్ట దగ్గర ఏర్పాటు చేసే స్టాల్స్ లో ముఖ్యంగా ట్రైబల్ కు సంబంధించిన వాటికి ప్రాముఖ్యత ఇవ్వాలని, ఆ స్టాల్స్ లో తేనె, కరక్కాయ పొడి, గిరిజనుల పాతకాలపు నగలు, వేదురు వస్తువులు, కుమ్మరి కమ్మరి వస్తువులు, సెల్ఫ్ హెల్ప్ గ్రూపు మహిళలకు సంబంధించిన స్టాల్స్ ఏర్పాట్లు చేసి పర్యాటకులకు అమ్మకాలు జరిపే వస్తువులు ప్రత్యేకంగా డిజైన్ గా ప్యాక్ చేసి సరసమైన ధరలకు అందించే విధంగా చూడాలని, పర్యాటకులు మరలా మరలా సందర్శించే విధంగా ఆకర్షణగా ఉండేలా స్టాల్స్ ఏర్పాటు చేయాలని అన్నారు. గిరిజన వంటకాలలో రెండు మూడు రోజులు శాఖాహారానికి ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. అందరూ సమన్వయంతో అప్పగించిన పనులు పూర్తిచేసి భద్రాచలం కు మంచి పేరు వచ్చేలా చూడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఆర్డీవో దామోదర్ రావు, ఇరిగేషన్ డి ఈ వెంకటేశ్వర్లు, ఏ ఈ వెంకటేశ్వర్, ఏ సి ఎం ఓ రమణయ్య, మిషన్ భగీరథ రాజారావు, ఏపీఎంలు జగదీష్, కిషోర్, జేడీఎం హరికృష్ణ, జిపిఈఓ శ్రీనివాసరావు, మ్యూజియం ఇంచార్జ్ వీరాస్వామి పాల్గొన్నారు.

## నూతన సంవత్సరం సందర్భంగా భద్రాద్రి హరి హరసుతుని దర్శనానికి వేలాది భక్తులు



భద్రాచలం, జనవరి 01 (వాయిస్ టు డే ) భద్రాద్రి హరిహర క్షేత్రం శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం లో బుధవారం తెల్లవారుజాము నుండే పూజా కార్యక్రమాలు ప్రారంభించారు. ఇరుముళ్ళు సమర్పించేందుకు తెలంగాణ, ఆంధ్రా ప్రాంతాల నాలుగు వైపుల నుండి దీక్ష స్వాములు తరలి వచ్చారు. నూతన సంవత్సరం సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. దీక్షల ముగింపు నేపథ్యంలో సుదూర ప్రాంతాల నుండి విచ్చేసిన అయ్యప్ప స్వామి దీక్ష స్వాములతో తెలంగాణా శబరిమల మన భద్రాద్రి హరిహర క్షేత్రంకు వచ్చి పదునెట్టాంబడి అధిరోహించి ఇరుముళ్ళు సమర్పిస్తున్న దీక్ష స్వాముల నేతికాయల నెయ్యితో ఆలయ నంబూద్రి శ్రీ అరుణ్ రామచంద్రన్ నేతృత్వంలో నెయ్యాభిషేక ప్రియునికి ప్రత్యేక అభిషేకం నిర్విహించిన అనంతరం ప్రత్యేక అలంకరణ తరువాత భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసారు. మన "భద్రాద్రి హరిహర క్షేత్ర" శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం, శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవాలయం, నవగ్రహ మండపం తరపున శ్రీ శివన్ గురు స్వామి ఆశీస్సులతో నిత్య బుధవార అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించారు.

ముందుగా దాతల ఆధ్వర్యంలో అన్ననైవేద్య కార్యక్రమం నిర్వహించారు. ప్రాంగణంలో అయ్యప్ప మాల, శివమాల , రామ మాల స్వీకరించిన స్వాములకు ప్రత్యేకంగా, వివిధ ప్రదేశాల్లో ఉన్న సుమారు 25 మందికి పాకెట్స్ రూపంలో, ప్రాంగణం లో మొత్తంగా సుమారు 1200 మందికి భక్తుల, యాత్రికులకు అన్న ప్రసాదాన్ని అందించారు. కార్యక్రమంలో ఆలయ కమిటి సభ్యులు, స్వాములు, భక్తులు పాల్గొన్నారు. తపస్య విద్యాసంస్థల అధినేత నెల్లిపాక వాస్తవ్యులు ముప్పాళ్ళ శ్రీధర్, మాధవి సహకారంతో 18 మెట్ల మహాపడి పూజ నిర్వహించారు.

## కులగణన సర్వే తప్పుల తడక... మాదిగలరా మేల్కోండి..

### ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నేత విస్సంపల్లి సిద్దు మాదిగ విజ్ఞప్తి..



జంగారెడ్డిగూడెం, జనవరి 1 (వాయిస్ టుడే ప్రతినిధి) రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న కుల గణన సర్వే తప్పుల తడకగా ఉందని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నేత, పోలవరం నియోజవర్గ ఇన్చార్జ్ విస్సంపల్లి సిద్దు మాదిగ పేర్కొన్నారు. కుల గణన సర్వేపై ఆయన "వాయిస్ టుడే ప్రతినిధి" తో మాట్లాడుతూ మక్కినవారిగూడెం పంచాయతీలో మాదిగల ఓట్లు సుమారు 600 పైచిలుక ఉంటే అందులో 275 పైనే మాదిగల పేర్ల ముందు క్రిస్టియన్ అని నమోదై ఉన్నాయని అని అన్నారు. ఈ నేపథ్యంలో రేపు వర్గీకరణ అమలు అయితే క్రిస్టియన్ అని నమోదైన వారందరికీ వారి పిల్లలకు విద్యా ఉద్యోగ సంక్షేమ రాజకీయ రంగాల్లో అన్యాయం జరుగుతుందని సిద్దు మాదిగ విమర్శించారు. ఇదంతా వైసిపి ఆడిన డ్రామాగా సిద్ధూ మాదిగ ఆరోపించారు. గ్రామ వాలంటీర్ల ద్వారా ఈ పేర్ల మార్పిడి జరిగిందని ఎస్సీ మాదిగ హిందూ తొలగించి క్రిస్టియన్ గా నమోదు చేయడం రాజ్యాంగ విరుద్ధమని సిద్ధూ మాదిగ ఈ సందర్భంగా దుయ్యబట్టారు. తక్షణమే పేరు పక్కన ఎస్సీ మాదిగ హిందూ చేర్చాలా రెవిన్యూ పంచాయతీ అధికారులు చర్యలు తీసుకోవాలని, అలాకాని పక్షంలో జిల్లాలోని సచివాలయాలు ముట్టడిస్తామని హెచ్చరించారు. అదేవిధంగా ఈ విషయంపై రాష్ట్ర వ్యాప్త ఉద్యమం చేపడతామని మా జాతికి అన్యాయం జరిగితే ఊరుకోమని ఈ సందర్భంగా సిద్దు మాదిగ పేర్కొన్నారు. ఎస్సీ వర్గీకరణ విషయంలో తమకు ముందు నుంచి అన్యాయం జరుగుతూనే ఉందని, ఎమ్మార్పీఎస్ అధినేత మంద కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో గత కొన్ని సంవత్సరాలుగా ఉద్యమాలు నిర్వహిస్తున్న నేటికీ అవి ఫలిస్తున్నాయని అయితే కొన్ని దుష్టశక్తులు పన్నిన పన్నాగంలో ఈ వర్గీకరణ విషయం ప్రక్కదోవ పడుతుందని అలా జరిగితే ఎమ్మార్పీఎస్ అధినేత కృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఉద్యమం ఉదృతం అవుతుందని సిద్దు మాదిగ హెచ్చరించారు.



## నవతెలంగాణ వాల్ క్యాలెండర్ ను ఆవిష్కరించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే జనవరి 1 : భద్రాద్రి కొత్తగూడెం నవతెలంగాణ గ్రూపు ఆధ్వర్యంలో రూపొందించిన వాల్ క్యాలెండర్ మరియు ప్యాకెట్ క్యాలెండర్ ను భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. బుధవారం లైబ్రేరియన్ హాల్లో జరిగిన వాల్ క్యాలెండర్ ఆవిష్కరణలో ఆయన మాట్లాడుతూ న్యాయవాదులు రోజువారి తమ విధులను నిర్వహించుకునేందుకు అనుగుణంగా ఉందన్నారు. కోర్టు రోజువారి పని దినాలు, పండుగలు సెలవు మొదలైన వివరాలతో సమగ్రంగా నవతెలంగాణ యూనిట్ ఆధ్వర్యంలో రూపొందించట%శీ% అభినందనీయమని అన్నారు. ఈ 2025 వ సంవత్సరంలో మీకు ,మాకు, మనందరికీ మంచి జరగాలని తద్వారా న్యాయవ్యవస్థ పట్ల ప్రజలకు నమ్మకం కలిగేటట్లుగా మన పని విధానం ఉండాలని ఆయన ఆకాంక్షించారు. రమేష్ కుమార్ మక్కడ్ మాట్లాడుతూ న్యాయవాదులు క్రమశిక్షణ, విలువలతో కూడిన పని విధానాన్ని అలవర్చుకొని బార్ అండ్ బెంచ్ సమన్వయంతో పని చేసుకోవాలని ఆయన అన్నారు .ఈ నూతన సంవత్సరంలో అందరికీ మంచి జరగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ క్యాలెండర్ ఆవిష్కరణలో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ సెక్రటరీ గొల్లపూడి భానుమతి ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జ్ బత్తుల రామారావు, ఒకటవ ,రెండవ అదనపు జూనియర్ న్యాయమూర్తులు ఏ.సుచరిత, కె.సాయి శ్రీ, భద్రాచలం న్యాయమూర్తి వి.శివ నాయక్, కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షులు లక్కినేని సత్యనారాయణ, సీనియర్ న్యాయవాదులు కటికం పుల్లయ్య జల సూత్రం శివరామ ప్రసాదరావు, శ్రీరాముల రవి , ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ ప్రవీణ్ సాదిక్ పాషా ప్రతిభ దూదిపాల రవికుమార్ సీనియర్ , జూనియర్ న్యాయవాదులు పీపీలు, నవ తెలంగాణ స్టాఫ్ డి. వెంకటేశ్వరరావు రిపోర్టర్ ఎన్. రమేష్ లు పాల్గొన్నారు.



## ఘనంగా మంత్రి కార్యాలయంలో నూతన ఆంగ్ల సంవత్సర వేడుకలు

ఖమ్మం జనవరి 1 ( వాయిస్ టుడే): తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఖమ్మం క్యాంప్ కార్యాలయంలో 2025 నూతన ఆంగ్ల సంవత్సర వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకల్లో క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జి తుంబూరు దయాకర్ రెడ్డి పాల్గొని కేక్ కట్ చేశారు. పొంగులేటి శీనన్న అభిమానులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## ఏఎస్పీని కలిసిన సీఐ

కామారెడ్డి వాయిస్ టుడే జనవరి 1: కామారెడ్డి ఏఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన చైతన్య రెడ్డిని బిక్కనూర్ సీఐ సంపత్ కుమార్ బుధవారం కలిశారు. ఈ సందర్భంగా ఆమెకు పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఏఎస్పీ చైతన్య రెడ్డి మాట్లాడుతూ.. శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీస్ సిబ్బంది అంకితభావంతో పని చేయాలని సూచించారు. సర్కిల్ పరిధిలో ఎలాంటి ఘటనలు జరగకుండా చూసుకోవాలని ఆమె సూచించారు.



## నెహ్రూ కప్‌లో సూపర్ స్ట్రైకర్స్, కొత్తపేట లెవెన్, వైఎంసీసీ జట్ల విజయం

భద్రాచలం, జనవరి 01 ( వాయిస్ టు డే ): భద్రాచలం జూనియర్ కళాశాల క్రీడామైదానం లో జరుగుతున్న తాళ్లూరి భారతీదేవి స్మారక 29 వ నెహ్రూ క్రికెట్ కప్ లో నాలుగవ రోజు పోటీలు ఆసక్తికరంగా జరిగాయి.ఉదయం జరిగిన మ్యాచ్లో సూపర్ స్ట్రైకర్స్ జట్టుపై కేఎన్ఆర్ జట్టు 6 వికెట్ల తేడాతో గెలిచింది. ముందుగా బ్యాటింగ్ చేసిన సూపర్ స్ట్రైకర్స్ జట్టు 14 ఓవర్లలో7 వికెట్లు కోల్పోయి 90 సాధించారు. 91 పరుగుల విజయ లక్ష్యంతో ప్రారంభించిన కే ఎన్ ఆర్ జట్టు కేవలం నాలుగు వికెట్లు కోల్పోయి 91 పరుగులు సాధించారు. ఈ జట్టులోని ఆర్యన్ 34 పరుగులు సాధించి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డుని అందుకున్నాడు.

మధ్యాహ్నం జరిగిన రెండవ మ్యాచ్లో చర్ల బ్లూ స్టార్స్ జట్టుపై కొత్తపేట జట్టు విజయం సాధించింది. ముందుగా బ్యాటింగ్ చేసిన చర్ల బ్లూ స్టార్స్ జట్టు 73 పరుగులకు ఆల్ అవుట్ అయ్యారు. కేవలం 5.2 ఓవర్లలో కొత్తపేట జట్టు రెండు వికెట్ల నష్టానికి 79 పరుగులు సాధించి విజయం సాధించారు. ఈ జట్టులోని దీపక్ మూడు వికెట్లు తీయడంతో మేన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డుని దక్కించుకున్నాడు.

ఈ అవార్డుని టి ఎన్ జి ఓ ప్రెసిడెంట్ డెక్క నరసింహారావు, కార్యదర్శి గగోరి బాలకృష్ణ, ట్రెజరర్ పగిడి నరసింహారావు, కే.ఆంజనేయులు అందజేశారు. సాయంత్రం జరిగిన మూడవ మ్యాచ్లో ఆర్ సి సి పాల్వంచ జట్టుపై వైఎంసిసి ఇల్లందు జట్టు విజయం సాధించింది. ఇల్లందు జట్టు 14 ఓవర్లలో మూడు వికెట్లు కోల్పోయి 149 పరుగులు సాధించారు. 150 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభించిన పాల్వంచ జట్టు 9 వికెట్లకు 121 పరుగులు చేసి పరాజయం పాలయ్యారు. ఈ మ్యాచ్ లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా నాలుగు వికెట్లు తీసిన వైఎంసిసి ఇల్లందు జట్టు బౌలర్ కౌశిక్ ఎంపిక అయ్యాడు. ఈ అవార్డును బ్రిలియంట్ స్కూల్( సారపాక) విద్యాసంస్థల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ బి నాగేశ్వరరావు (బీఎన్ఆర్) అందించారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ కప్ వ్యవస్థాపకులు తోటమల్ల బాలయోగి, అధ్యక్షులు అట్లూరి శ్రీధర్, కార్యదర్శి దాట్ల శ్రీనివాసరాజు, ఉపాధ్యక్షులు గుమ్ములూరి శ్రీనివాస్, సెక్రటరీ సలీం, కోశాధికారి కుంచాల సదానందం, కమిటీ సభ్యులు పూనెం ప్రదీప్ కుమార్, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం ఏఎస్పీగా విధుల్లో చేరిన విక్రాంత్ కుమార్



భద్రాచలం, జనవరి 01 (వాయిస్ టు డే ): భద్రాచలం అసిస్టెంట్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (ఏఎస్పీ) గా విక్రాంత్ కుమార్ సింగ్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. 2022 ఐపీఎస్ బ్యాచ్ కు చెందిన విక్రాంత్ కుమార్ సింగ్ ప్రస్తుతం గ్రౌహౌండ్స్ లో విధులు నిర్వహిస్తూ భద్రాచలం ఏ ఎస్పీ గా బదిలీ పై వచ్చారు. ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని గజియాబాద్ విక్రాంత్ కుమార్ స్వస్థలం. 2022 లో ఐ పి ఎస్ కు ఎంపికయ్యారు. బీటెక్ పూర్తి కాగానే 2015 లో విక్రాంత్ సింగ్ ఎస్బీఐ పీవో గా ఎంపికయ్యారు. 2016 నుంచి రెండుసార్లు సివిల్స్ ల్కు ప్రయత్నించారు. 2022 లో ఉత్తీర్ణత సాధించి ఐ పి ఎస్ కు ఎంపికయ్యారు. అనంతరం జాతీయ పోలీసు అకాడమీలో శిక్షణ పొందిన తరువాత 2024 జనవరి 8 న భద్రాద్రి కొత్త గూడెం జిల్లాలో ప్రొబేషనరీ గా విధుల్లో చేరారు. అప్పటినుంచి మార్చి మూడో తేదీ వరకు వివిధ హోదాల్లో విధులు నిర్వహించారు. మార్చి 4 నుంచి మే 25 వరకు విక్రాంత్ కుమార్ సింగ్ లక్ష్మీదేవిపల్లి ఎస్ హెచ్ వో గా బాధ్యతలు నిర్వహించారు. అనం తరం ప్రొబేషనరీ కాలపరిమితి పూర్తి చేసుకొని జూన్ లో జాతీయ పోలీసు అకాడమీకి వెళ్లి శిక్షణ పొందారు.

## సి.ప్రభాకర్ కోరుట్ల గ్రంథాలయం నూతన సంవత్సరం వేడుకలు

కోరుట్ల వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి జనవరి1: కోరుట్ల పట్టణ కేంద్రంలోనీ సి ప్రభాకర్ గ్రంథాలయంలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవడం జరిగింది. సకల ప్రాణులు ప్రేమ స్వరూపులే ఈ నినాదం అందరికీ ఆదర్శంగా ఉండాలి,అందరు సుఖ సంతోషాలతో తమ జీవితాలను ఆనందంగా గడపాలంటు వక్తలు సూచించారు.కమిటి అధ్యక్షులు రాస భూమయ్య ,అధ్యక్షులు చెన్న విశ్వనాథం,కమిటి సభ్యులు ఎండి. ముక్రం,వోటరీ కరి శ్రీనివాస్, రాచకొండి పెద్దదేవన్న, శికారిగంగాధర్, మామిడిపెల్లిరామకృష్ణ, పరమేశ్వర్,ఎన్నంరాధ, ఎం డి సత్తార్,కొక్కుల గంగాధర్ ఎండి మౌలానా,సాంబార్ మహేష్,గోపం లక్ష్మీనారాయణ,విద్యార్థులు కే.మధుకర్,రామకృష్ణ,పి.మనోజ్, ఆర్.గీత,వి.శ్రవణ, ఏ.మౌనిక,తదితరులు పాల్గొన్నారు.





## మున్సిపల్ కార్పొరేషన్ డ్రైవర్ల సంఘం శుభాకాంక్షలు

ఖమ్మం, జనవరి 1 ( వాయిస్ టుడే ): ఆంగ్ల నూతన సంవత్సర సందర్భంగా మున్సిపల్ కార్పొరేషన్ డ్రైవర్ల సంఘం ఆధ్వర్యంలో ఖమ్మం నగర మేయర్ శ్రీమతి పునుకొల్లు నీరజ ని మర్యాదపూర్వకంగా కలసి పూల బొకే ఇచ్చినూతన సంవత్సర శు భాకాంక్షలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు ప్రభుత్వ డ్రైవర్ల సంఘం అధ్యక్షులు ఎండి అబ్దుల్ హాకీం, అబ్బు రాములు, జానీ మియా, అన్వర్, షేక్ అహ్మద్, ఎంపీజే బృందం తదితరులు ఉన్నారు.



## భీమా కోరేగావ్ 206 విజయోత్సవం

ఖమ్మం, జనవరి 01 ( వాయిస్ టుడే ): ఖమ్మం నగర డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సెంటర్లో మాల మహానాడు భీమా కోరేగావ్ 206 విజయవత్సవ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమానికి మాల మహానాడు రాష్ట్ర ఉపాధ్యక్షుడు మరియు ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఉమ్మడి ఖమ్మం జిల్లా కన్వీనర్ గుంతేటి వీరభద్రం, గౌరవ సలహాదారులు లింగాల రవికుమార్ వరద నరసింహ రావు స్టీరింగ్ కమిటీ సభ్యులు కొరివి దయానంద్ దామల్ల సత్యనారాయణలు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గుంతేటి వీరభద్రం మాట్లాడుతూ 1818 మహారాష్ట్రలో మహార్ సైన్యం అయిన 500 మంది నాటి పీశ్వా సైన్యంపై యుద్ధం చేసి ఆ సైన్యాన్ని చిత్తుచిత్తుగా ఓడించి చత్రపతి శివాజీకి ఆనవాలుగా పంపిన చరిత్ర మహార్ సైన్యాలకు ఉందని అన్నారు జిల్లాలో భీమా కోరేగావ్, విజయోత్సవ కార్యక్రమాన్ని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర జనవరి ఒకటవ తారీఖున ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్నామన్నారు. లింగాల రవికుమార్ మాట్లాడుతూ మహార్ సైన్యం అంటే యుద్ధ వీరులని మాలలు అంటేనే ఏ బాధ్యతలో అయిన ప్రాణాలను లెక్కచేయకుండా చిత్తశుద్ధితో ఆత్మగౌరవంతో పనిచేస్తారని ఈ సందర్భంగా పేర్కొన్నారు అందులో భాగంగానే ఆనాడు పీస్వా సైన్యం చేసిన అక్రమ యుద్ధాలను మహార్లు ఎదుర్కొని సవాలుగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు కొట్టే సుధాకర్ ప్రధాన కార్యదర్శి గుమ్మడి కనకరాజు వర్కింగ్ ప్రెసిడెంట్స్ దాసరి శ్రీనివాస్ పాలపాటి మిన్ను కామా ప్రభాకర్ ప్రచార కార్యదర్శి జమ్మి వీరబాబు దామల్ల వెంకటేశ్వర్లు నగర వర్కింగ్ ప్రెసిడెంట్ పేరం మల్లయ్య ఉపాధ్యక్షులు ఎర్ర గంగాధర్ తలారి రాధాకృష్ణ కర్నే రాములు గాదరి బాబు కరాటే వేణు ప్రముఖ గాయకుడు పాగి వెంకన్న నల్లపు రమేష్ చింతపల్లి వెంకటేశ్వర్లు దార సంజీవరావు దామల్ల అశోక్ మున్నే భాయ్ లతోపాటు జిల్లా నాయకులు అందరూ పాల్గొని మహార్ సైన్యానికి ఘనంగా నివాళు లర్పించారు

## బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో నూతన సంవత్సర వేడుకలు

ఖమ్మం ,జనవరి 1 ( వాయిస్ టుడే ): బిఆర్ ఎస్ జిల్లా కార్యాలయంలోకార్యక్రమానికి హాజరైన మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు , మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, మాజీ రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు జిల్లా పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ తో కలిసి కేక్ కట్ చేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.అనంతరం మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు మధిర నియోజకవర్గం నుండి హాజరైన ముదిగొండ, చింతకాని,బోనకల్, మధిర మండలాలకు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులను రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండ బాల కోటేశ్వరరావు తో కలిసి పార్టీ జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్ ని కలిసి కేక్ తినిపించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మధిర నియోజకవర్గ మండలాల టిఆర్ఎస్ పార్టీ అధ్యక్ష కార్యదర్శులు పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు హాజరైనారు.



## తాళ్లపల్లి రవి జన్మదినోత్సవ వేడుకలు

ఖమ్మం, జనవరి 01 ( వాయిస్ టుడే ) బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మాల మహానాడు జాతి అధ్యక్షులు తాళ్లపల్లి రవి జన్మదినోత్సవ వేడుకలు ముదుసు జాకోబ్ ప్రతాప్ అధ్యక్షతన ఖమ్మం నగరంలోని వైయస్సార్ నగర్ నందు ఎంతో అత్యంత ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో దోమల వెంకన్న అంతోటి అయోధ్య గుడిమాళ్ళ రాజ్ కుమార్, నిమ్మతోట అశోక్, మొండ్రి రాజ్యలక్ష్మి, కంటెపూడి విజయ్, దోమల సునీత, అనూష, మర్రి వెంకటరమణ, సంఘవి,జిల్లా మీడియా అధికార ప్రతినిధి కొదమగుంట్ల సంపత్ కుమార్,కామల్ల సునీల్,వి బి చారీ తాళ్లపల్లి మణిరత్నం తదితరులు పాల్గొన్నారు.

# కాలం కహానీ!!

**డాక్టర్ ఆయేషా సుల్తానా**



ఖమ్మం బ్యూరో, జనవరి 1 ( వాయిస్ టుడే ): కాలం చిత్రమైనది. ముందడుగే కానీ వెను కడుగన్నదే ఎరుగనిది. కాలం విలువైనది. అందులో గడిచిన కను రెప్ప పాటు కాలం కూడా తిరిగి రానిది. నిర్విరామంగా తిరిగే కాలచక్రంలో మనిషి తన సౌకర్యం కోసం ఏర్పరచు కున్న కొలమానమే సంవత్సరం. 365 రోజులు-ఒక సంవత్సరం- ఇది ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కొలమానం. ఇంగ్లీషు నెలలు జనవరి మొదలుకొని డిసెం బర్ వరకు 12 నెలలు గడిచి కాలం ఒక ఆవృత్తాన్ని పూర్తి చేసుకుంటుంది. వివిధ ధర్మాల వారిలో, ప్రాంతాల వారిలో నూతన సంవత్సరం విష యంలో ఎంతో వైవిధ్యం ఉంది. తెలుగు వారు ఉగాది నాడు, దక్షిణాది వారు సౌరమానం ప్రకారం, చైత్ర మాసంలో, ఇస్లామిక్ క్యాలెండర్ చంద్ర మానం ప్రకారం మొహరంలో... ఇలా బెంగాల్ లో బైశాఖ్, కేరళలో విషుబీ అసోంలో బిషు పేరిట ఈ నూతన సంవ త్సరాది పండుగను జరుపుకుంటారు. గ్రెగేరి యన్ కాలెండర్ ప్రకారం జనవరి 1న నూతన సంవత్సరాన్ని ప్రపంచ మంతటా జరుపుకోవటం 1940 తర్వాత బ్రిటీష్ వారి పాలనా కాలం నుండి ప్రారంభమై ప్రాచు ర్యం సంత రించుకుంది. ఈ కాల ప్రవాహంలో క్షణాలు నిమిషాలుగా, నిమిషాలు గంటలుగా, గంటలు రోజులుగా, రోజులు నెలలుగా, నెలలు సంవత్స రాలుగా, సంవత్సరాలు దశాబ్దాలుగా, శతాబ్దాలుగా ఒరిగిపోతుంటాయి. ఇక కాలం కహానీ పక్కకు పెడితే ఇక్కడో చిన్న సందేహం !

చెట్టు క్యాలెండర్ చూసుకుని చిగురి స్తుందా? పిట్ట అలారం పెట్టుకొని లేస్తుందా? జంతువులు జనవరి ఫస్ట్ విషెస్ చెప్పుకుంటాయా? సాపం... వాటి మానాన అవి పని చేస్తుంటాయి తిధులూ, వారాలు, వర్జ్యాలు చూసు కోవు. రాహుకాలం, యమగండం తెలియదు. అయితే తనకు మరుక్షణం ఏం జరగనుందో తెలీని మనిషి నూరేళ్ళ ఆయుష్షు అని నమ్మి కాలం కీళ్ళు విరి చేసి.. తేదీలని, నెలలనీ, సంవత్సరాలనీ విడగొట్టాడు. మంచి రోజులూ, అమృత ఘడియలు నిర్ణయిం చాడు. మనిషి తన రోజువారీ జీవితంలో కాలమానం అనేది ఒక విడదీయలేని బంధం:

ఓహ్..... 2025! అప్పుడే కొత్త సంవత్సరం వచ్చేసింది. నిజానికి నేస్తాలు చెప్పిన నూతన సంవత్సర శు భాకాంక్షలు ఇంకా అందరి చెవుల్లో మార్మోగుతూనే ఉన్నాయి. మిత్రులు తినిపించిన మిఠాయి తాలూకు తీపి నాలుకపై పల్చగా తగులుతూనే ఉంది. నూతన సంవత్సర వేడుకలు,ఆటపాటల హోరు మరువనే లేదు.

సంతోషంగా గడిపిన కాలాన్ని గుర్తుంచు కోవడం మంచిది కూడా ఉత్సాహంగా పని చేయడానికి ఇంధనంగా పని కొస్తుంది. 2024 సెలవు పుచ్చుకుని 2025కి స్వాగతం తెలిపిన ఈ సమ యంలో ఒక్కసారి తేరిపార చూసుకుని మంచి చెడ్డలు బేరీజు వేసుకునే సందర్భం. ఆయా రంగాలలో పరిణా మాలేమిటో, పర్యవసానాలేమిటో పరిశీలించుకుని పాఠాలు నేర్చుకునే తరుణం. కాలం విషయంలో వీడ్కోలు స్వాగతం కలిసే ఉంటాయి. అది నిరంతరాయం గనక, జన జీవనమూ అంతే. నిర్విరామ కదలికే దాని స్వభావం. గతాన్ని సమీక్షించుకుంటేనే భవిష్యత్తును వీక్షించడం సాధ్యం. 'మంచి గతమున కొంచెమే నొయ్" అని మందగించక ముందు కడుగెయ్ అని ప్రబోధించాడు. వెనక్కు చూడటమంటే వెనక్కు నవచటం కాదు. అది సాధ్యమూ కాదు. ముందుకు పోవడం ఎలాగో అందుకే ఏడాది కాలంలో మనం ఏం చేశామని సమీక్షించుకోవాలి. ఏది సాధించాం! ఏది సాధించలేకపోయాం నెమరువేసు కోవాలి. మనకు మనం చేసుకున్న బాసలు ఎంతవరకు ఆచరించామో పరిశీలించుకోవాలి. సరికొత్త అక్ష్యాల్ని నిర్దేశించుకోవాలి. ఇతరులకు వీలైనంత దానికి ప్రయత్నం చేయాలి. కొత్త సంవత్సరంలో అందరికీ సరికొత్త ఆలోచనలు విరబూయాలి. మన ఒంట్లోని అదనపు కొవ్వును ఎలా. కరిగించుకోవాలని చూస్తామో, అలాగే మనం అలవాటు చేసుకున్న కొన్ని మూస పద్ధతుల్ని, మూస ధోరణుల్ని, ఆలోచనల్ని వదిలించేసుకోవలసిన సమయం ఇది అని గుర్తించాలి.

టైమ్ ఈజ్ గోల్డ్' అంటారు. కాలం వె ఒక్క క్షణం మళ్ళీ తిరిగిరాదు. సమ యాన్ని మంచుగడ్డతో పోల్చడం జరిగింది. మంచు కరిగిపోయినట్లు సమయం కూడా కరిగి పోతుందని, కాలం విలువను తెలియజే యటం జరిగింది. అదేవిధంగా ప్రవక్త(స) వారు ఆయన ప్రవచనాల ద్వారా 'సమయం చేజారే ముందు దాని విలువ తెలు సుకో" అని ప్రబోధించారు. అయితే నిన్న గడిచిపోయింది. రేపు ఏం జరగ నుందో మనకు తెలీదు. రేపటి నమ్మ కమూ లేదు. కాబట్టి మన చేతిలో ఉన్న సమయం- 'నేడు' దీన్ని గుర్తించి, క్రమించి నట్లయితే ఇక విజయం మన సొంతం. అనేకసార్లు వైఫల్యం పొందినా, దాని ద్వారా నేర్చుకుని, పట్టు విడవకుండా సాధించే ప్రయత్నం చేస్తే. ఈ ప్రపంచానికి మన విజయగాథను అందించవచ్చు.

నిజానికి కొత్త సంవత్సరమనేది కేవలం కాలంలో ఒక మలపు మాత్రమే. మార్పు క్యాలెండర్తో కాదు... మనతో ప్రారంభ మవ్వాలి. ఆశలు, ఆశయాలు ఉంటే చాలవు. వాటిని ఫలింపజేసుకునే అంకిత భావం అచంచల కృషి వుండాలి.

వ్యక్తిగత ఆకలు, ఆశయాలు, లక్ష్య సాధనలు మాత్రమే కాదు విశ్వజన శ్రేయస్సుకు ఎవరికి వారు తమ కొత్తగా ఆలోచించాలి. ఆలోచనలు ఆచర ణలో పెట్టేందుకు అహర్నిశలు శ్రమిం శాంతికి విఘాతం కలగనిరీతిలో నడుచుకోవాలి. తొలిలువైన కాలాన్ని అందుకు తగ్గట్టుగా వినియోగించుకో గలిగితే విజయాలు సిద్ధించటం తథ్యం. సరికొత్త కృషితో కలలు నిజం చేసు ఆతడానికి ప్రయత్నించాలి. నాణ్యమైన ఆలోచనలతో ముందుకు సాగేవారికి నూతన సంవత్సరంతో పనేముంది? ప్రతిరోజూ నవనధాన్యప్తంగా అవిష్కరి స్తుంది. గట్టి చేతులు, కొత్త ఆలోచనలు. దృఢ సంకల్పాలు" మీ పెట్టుబడి అయితే ఘన విజయాలు మీవే!

గంటకు 1610 కిలోమీటర్ల వేగంతో భూమి నిరంతరంగా తిరుగుతూనే ఉంటుంది. దానితోపాటు మనం కూడా, సమాంతరంగా ప్రయాణం చేస్తున్నాం. కాలానికి కొత్త పాతా లేదు. గడిచిన ప్రతిక్షణమూ పాతదే! వచ్చే ప్రతి క్షణమూ కొత్తదే. మనం అనుకోవటా నిక్ తప్ప కాలం గురించి కాలానికి ఎలాంటి కొత్త విశేషమూ లేదు. వెలాంటి మునుములేదు. హోలన్నీ ఇవన్నీ మనుషులు పెట్టుకున్న పరిమితులు. కాల ప్రవాహంలో ప్రతి కొత్తగా ఆలోచిసే కాలవగాహన ఏర్పడుతుంది. కాలం కళ్ళెంలా కాకుండా వేకువలా వెల్లువలా అవగత మవుతుంది.

మన సౌలభ్యం కోసమే కాల విభజన చేసుకున్నాం. నిన్న, నేడు, రేపు అన్న రేఖలు గీసుకున్నాం. మన ఆశలు, ఆలోచనలు, అనుభవాలూ జోడించ నంతవరకూ కాలానికి ఏ ప్రత్యేకతా లేదు.

కాలంలో, దాని మాయాజాలంలో పడడం కాదు, కాలం వెంటపడాలి. కాలం మనల్ని గుర్తు పెట్టుకునేం తవరకూ వెంటపడాలి. అందుకే రండి! కొత్త సంవత్సరానికి కాదు... కొత్తగా.. కొత్త ఆలోచనలకు, కొత్త ఉత్సాహానికి స్వాగతం పలుకుదాం...

# రోడ్డు ప్రమాదాలకు మానవ తప్పిదాలే కారణం

**వైరా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ వరప్రసాద్**

**వైరా ఎంవీఐ వరప్రసాద్**




సత్తుపల్లి ఆర్సి, జనవరి 1 ( వాయిస్ టుడే ): ప్రపంచంలో ఎక్కడైనా ప్రమాదం జరిగిన 90 % మానవ తప్పిదాల వల్లే జరుగుతాయని వైరా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఏ వరప్రసాద్ అన్నారు. బుధవారం ఖమ్మం జిల్లా వైరా రవాణా శాఖ కార్యాలయంలో రోడ్డు భద్రత మహెూత్సవాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రయాణాలు చేసేటప్పుడు కచ్చితంగా జాగ్రత్తలు పాటించాలని ఆయన సూచించారు. ద్విచక్ర వాహనాల పై వెళ్లేటప్పుడు డ్రైవర్ తో పాటు వెనక కూర్చున్న వ్యక్తి కూడా హెల్మెట్ ఎంతో అవసరమన్నారు. కారులో వెళ్లేటప్పుడు తప్పకుండా సీట్ బెల్టు ను వాడాలన్నారు. ముఖ్యంగా మద్యం సేవించినప్పుడు ఏ మాత్రం కూడా వాహనాల జోలికి వెళ్లకూడదన్నారు.

మద్యం మానవుల్లోని నరాల్లోకి వెళ్లి నిద్రవస్థకు వెళ్తామని, అలాంటప్పుడు నిద్రతో పాటు వాహనాలు వెలుగులు డబల్ గా కనిపించడంతో ప్రమాదాలకు గురి అవకాశం ఉందన్నారు. అదేవిధంగా రోడ్డుపక్కన ఉన్న సిగ్నల్ ను వాటి విలువలను తెలుసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. సిగ్నల్ సూచిక బోర్డుల ద్వారా ప్రమాదాలను అరికట్టవచ్చు అన్నారు. మూల మలుపుల వద్ద ఓవర్టేక్ చేయవద్దని పూర్తిగా ఎడమవైపు వెళ్ళాలని సూచించారు. అదేవిధంగా ఎప్పుడైనా ప్రమాదాలు జరిగి ఎవరైనా ప్రాణాపాయం స్థితిలో ఉంటే వారికి వెంటనే ప్రథమ చికిత్స తో పాటు 108,101,104 లకు సమాచారం అందించి వారి ప్రాణాలను కాపాడిన వారమవుతామన్నారు. ఇవి గమనించి మన ప్రాణాలతో పాటు ఎదుట వచ్చే వారి ప్రాణాలను కాపాడటానికి సహకరించాలని అన్నారు. ఈ సూచనలపై వాహనదారులు అందరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కార్యాల సిబ్బంది, వాహన డ్రైవర్లు లారీ ఓనర్ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కార్మికులకు దక్కవలసిన బెనిఫిట్స్ దక్కటం లేదు..

## బ్రోకర్లను దరి చేయనీయకండి



ఖమ్మం, జనవరి 1 ( వాయిస్ టుడే ) తెలంగాణ ప్రగతి భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘాల ఐ ఎఫ్ టు యు ఆధ్వర్యంలో ఈరోజు2025 నూతన క్యాలెండర్ ఆవిష్కరణ ముఖ్యఅతిథి, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ ఆఫీసర్ కె విజయభాస్కర్ రెడ్డి నూతన క్యాలెండర్ 2025 ఆవిష్కరించబడినది ఈ సందర్భంగా విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ నిజమైన కార్మికులకు దక్క వలసిన బెనిఫిట్స్ దక్కటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికుల పేరు పెట్టుకుని అనేకమంది బ్రోకర్లు ఆఫీస్ చుట్టూ తిరుగుతూ కార్మికుల సొమ్ముని దుర్వినియోగం చేస్తుందని దుయ్యబట్టారు కార్మికుల పట్ల నిజాయితీగలిగిన ఐ ఎఫ్ టు యు లాంటి కార్మిక సంఘాలు కార్మికుల పక్షాన నిలబడి కార్మికుల సొమ్ము దుర్వినియోగం చేస్తున్న బ్రోకర్లను రానీయకుండా నివారించాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఐ ఎఫ్ టి యు ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి ఐ వెంకన్న మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికుల ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలి, సంక్షేమ పథకాలను మెరుగుపరచాలి. కోరారు భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో, లేబర్ కార్డులు సకాలంలో అందజేయడంలో, సంక్షేమ పథకాలను మెరుగుపరచడంలో పాలకులు వైఫల్యం చెందుతున్నారని, కార్మికుల పట్ల నిర్లక్ష్య వైఖరిని అవలంబిస్తున్నారని ఐఎఫ్ టి యు జిల్లా ప్రధాన కార్యదర్శి ఐ వెంకన్నఅన్నారు.

ఖమ్మం జిల్లా కేంద్రం ఐ ఎఫ్ టు యు ఆఫీస్ సెంటర్ వద్ద తెలంగాణ ప్రగతిశీల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం (ఐఎఫ్ టి యు) క్యాలెండర్ ఆవిష్కరణ సదస్సు సమావేశం కామ్రేడ్ బోడ నాగేశ్వరరావు అధ్యక్షన నిర్వహించారు. ఈ సందర్భంగా ఐ వెంకన్న మాట్లాడుతూ రాష్ట్రంలో 25 లక్షల మందికి పైగా భవన ఇతర నిర్మాణ కార్మికులు ఉన్నారని, తమ శ్రమ శక్తితో ప్రభుత్వ,ప్రైవేటు రంగంలో పెద్ద పెద్ద ప్రాజెక్టులు,బ్రిడ్జీలు, అందమైన బిల్డింగులు నిర్మాణం చేస్తున్నారని వారి బతుకులు మాత్రం అందకారంగానే నిరంతరం కొనసాగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. వీరి సంక్షేమం పట్ల చూసి చూడనట్లు అధికారులు,పాలకులు వ్యవహరిస్తున్నారని ఈ తీరును మార్చుకోవాలని అన్నారు. అడ్డాల వద్ద నిర్దిష్టంగా పనిచేస్తున్న కార్మికులను గుర్తించి వారికి లేబర్ కార్డును ఉచితంగా అందజేయాలని, రెన్యువల్ కూడా ప్రభుత్వమే చేయించాలని అన్నారు. కార్మికుల జీవన విధానాన్ని మార్చడానికి భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డును ఏర్పాటు చేసిన, సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు కావడంలేదని అన్నారు.

తెలంగాణ ప్రగతిశీల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం (ఐ ఎఫ్ టి యు) ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులుతు పటేల్ మాట్లాడుతూ.. నిర్మాణ కార్మికుల క్లైమ్ లు అప్లై చేసుకున్న ప్రతి కార్మికుడి కి డబ్బులను నేరుగా బ్యాంక్ ఖాతాలోనే 30 రోజుల్లో జమ చేయాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రగతిశీల భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం నాయకులు సల్ల రామ నరసయ్య ఖమ్మం టౌన్ రాడ్ బెండింగ్ బిల్డింగ్ యూనియన్ అధ్యక్షులు ఎల్ సైదులు కార్యదర్శి కుంట్ల సతీష్ కోశాధికారి ఒబ్బని దాస్ సిహెచ్ దేవదాస్ బి రమేష్ అవినాష్త వీరబాబు కే పుల్లయ్య చైతన్య ఎస్.కె పాషా గురవయ్య సుమన్ కృష్ణ,దితరులు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజు నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



ముదిగొండ, జనవరి 1 వాయిస్ టుడే : రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన సన్నిహితులు వీ.ప్రకాష్,ఆకుల రజిత్ కుమార్ తదితర ప్రముఖులతో కలిసి నూతన సంవత్సర -2025 క్యాలెండర్ ను ఆవిష్కరించారు.రవన్న యువసేన ప్రముఖులు నానబాల హరీష్,వెంపటి ఉపేందర్ తదితర అభిమానగణం ప్రచురించిన ఈ క్యాలెండర్‌ను ఎంపీ రవిచంద్ర హైదరాబాద్ బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని తన నివాసంలో మంగళవారం అర్ధరాత్రి ఆవిష్కరించారు.ఈ సందర్భంగా హరీష్, ఉపేందర్,నరాల సాయికుమార్, బిందు సారథి,గోపీ, వినోద్,రాజేష్ తదితరులు ఎంపీ వద్దిరాజుకు పుష్పగుచ్ఛమిచ్చి శాలువాతో సత్కరించారు.ఎంపీ రవిచంద్ర తన అభిమానులకు మిఠాయిలు తినిపించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.వారి వెంట కొట్టే నర్సి,వెగ్గలం మనోజ్,యలగందుల గోపి తదితరులు ఉన్నారు.

# ఇంటలిజెన్స్ గంగాధర్ హెడ్ కానిస్టేబుల్ కు ఉత్తమ సేవా పతకం

## 30,000 నగదు రివార్డ్..



జగిత్యాల్ వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి జనవరి 1: జగిత్యాల జిల్లా పోలీస్ శాఖ లో ఉత్తమ సేవలు అందించినందుకు గాను నూతన సంవత్సరం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ సేవా పతకాలకు వివిధ శాఖలలో పని చేస్తున్న రాష్ట్ర పోలీసులకు లా అండ్ ఆర్డర్, ఇంటలిజెన్స్,ఎస్బి,ఎస్ ఐ బి,ఐటీ సెల్,సీఐడి అధికారులు,సిబ్బందిని హోం శాఖ ఎంపిక చేసింది. కాగా ఇంటలిజెన్స్ కరీంనగర్ జోన్ లోని జగిత్యాల అసెంబ్లీ నియోజకవర్గం తోపాటు జిల్లా కేంద్రం బాధ్యతలు నిర్వహిస్తున్న ఇంటలిజెన్స్ ఫీల్డ్ ఆఫీసర్ వావిలాల.గంగాధర్ హెచ్. సి 1652ను ప్రభుత్వం అందజేసే ఉత్తమ సేవా పతకం తోపాటు రూ. 30,000/- నగదు రివర్డ్ కు ఎంపికయ్యారు.

విధినిర్వహణలో హెడ్ కానిస్టేబుల్ వి.గంగాధర్ ఇంటెలిజెన్స్ పోలీస్ వృత్తి రీత్యా ఎక్కువగా ప్రజాసంబంధాల్లో ఉండడం వృత్తిలో నిబద్దత,ఉత్తమ ప్రతిభ కనబర్చడం వల్ల తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆయనను ఈ పతకానికి ఎంపిక చేసినట్లు తెలిసింది. హెడ్ కానిస్టేబుల్ వి.గంగాధర్ గతంలో అనేక సేవా పతకాలు అందుకోగా విధినిర్వహణలో నైపుణ్యం అంకితభావంతో ఆయన చేసిన పనికి ఉన్నతాధికారుల మన్ననలను కూడా పొందారు. గంగాధర్ ఉత్తమ సేవా పతకానికి ఎంపిక కావడం పట్ల ఇంటెలిజెన్స్ కరీంనగర్ జోనల్ ఇన్స్పెక్టర్ బి. రాజేందర్,ఎస్సై వెంకటయ్య లు అభినందించగా ఫీల్డ్ ఆఫీసర్లు ఎం. శ్రీనివాస్,రషీద్, నయీమ్,రాము,సాగర్, రైటర్ రియాజ్ లు శుభాకాంక్షలు తెలియజేసారు.



# కడియం కుటుంబానికి నూతన సంవత్సర శుభాకాంక్షల వెల్లువ

**నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ప్రజా ప్రతినిధులు**

**దివ్యాంగులతో నూతన సంవత్సర వేడుకలు జరుపుకున్న ఎంపీ, ఎమ్మెల్యే**

**ఎంపీ, ఎమ్మెల్యే లకు చిల్పూర్ ఆలయ వేద పండితుల ఆశీర్వచనం**

హనుమకొండ, వాయిస్ టుడే: నూతన సంవత్సరం సందర్భంగా వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి కి ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, మానసిక దివ్యాంగ చిన్నారులతో కలసి కేక్ కట్ చేశారు. చిన్నారులకు ఎంపీ ఎమ్మెల్యే స్వయంగా స్వీట్స్ తినిపించి న్యూ ఇయర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, ఎంపీ మాట్లాడుతూ 2025 ఈ నూతన సంవత్సరంలో, ఇందిరమ్మ రాజ్యంలో తెలంగాణ ప్రజలందరూ సుఖ సంతోషాలతో గడపాలని, గ్రామాలలో ప్రశాంత వాతావరణంతో పల్లెలు పైర్లు పచ్చగా కళకళలాడాలని, విచ్చేసిన ప్రతి ఒక్కరికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చిల్పూర్ ఆలయ వేద పండితులు నూతన సంవత్సరం పురస్కరించుకుని ఎంపీ, ఎమ్మెల్యేలకు వేద ఆశీర్వచనం అందజేశారు.




# నేటి నుంచి ఉపాధ్యాయ అర్హత పరీక్ష

**మహబూబ్‌నగర్‌లో రెండు కేంద్రాల ఏర్పాటు**

**ఈ నెల 20 వరకు రోజుకు 360 మంది హాజరు**

పాలమూరు : ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) ఈ నెల 2 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించేందుకు మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో రెండు పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశారు. క్రిస్టియన్‌పల్లిలో ఉన్న ఫాతిమా విద్యాలయంతో పాటు, ధర్మాపూర్ వద్ద ఉన్న జేపీఎన్‌సీఈ కళాశాలలో పరీక్షలు నిర్వహిస్తారు. ఉదయం 90 మంది చొప్పున రెండు కేంద్రాల్లో 180 మంది పరీక్షలు రాయనున్నారు. మధ్యాహ్నం 180 మంది పరీక్షలకు హాజరుకానున్నారు. ఇప్పటికే ఉపాధ్యాయ అర్హత పరీక్ష కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు తమ హాల్ టికెట్లను అంతర్జాలం ద్వారా డౌన్‌లోడ్ చేసుకున్నారు. అందులోనే తేదీ, సమయం, పరీక్ష కేంద్రం తదితర వివరాలు ఉంటాయి. అభ్యర్థులు పూర్తిగా కంప్యూటర్ ద్వారానే అర్హత పరీక్ష రాయాల్సి ఉంటుంది. పరీక్ష కేంద్రాల్లో అభ్యర్థులకు అవసరమైన వసతులు కల్పించారు. డీఎస్సీలో ఉపాధ్యాయ పోస్టులకు దరఖాస్తు చేసుకోవడానికి టెట్ ఉత్తీర్ణత తప్పనిసరి. డీఈడీ, బీఈడీ కోర్సులు పూర్తిచేసిన వారు టెట్ రాస్తారు. గతేడాది అక్టోబర్‌లో డీఎస్సీ ద్వారా జిల్లాలో 240 పోస్టులను భర్తీ చేసిన విషయం విధితమే. ఈ ఏడాది కూడా ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేసేందుకు ప్రభుత్వం త్వరలనే ప్రకటన జారీ చేసే అవకాశాలు ఉన్నాయి. టెట్‌లో అర్హత సాధించి ఉద్యోగాన్ని కైవసం చేసుకోవాలనే పట్టుదలతో అభ్యర్థులు పుస్తకాలతో కుస్తీలు పడుతున్నారు.

ముగ్గురు జీహెచ్‌ఎంలకు పర్యవేక్షణ బాధ్యతలు.. : టెట్ పర్యవేక్షణ బాధ్యతలను విద్యాశాఖ ముగ్గురు జీహెచ్‌ఎంలు వెంకట్రాముడు (హన్వాడ మండలంలోని వేపూర్ జడ్పీహెచ్‌ఎస్), వెంకట్రాములు (నవాబ్‌పేట మండలంలోని పోమాల్ జడ్పీహెచ్‌ఎస్), రాంచందర్ (హన్వాడ ప్రభుత్వ ఉన్నత పాఠశాల (ఉర్దూ మాధ్యమం)లకు అప్పగించారు. వారు ఉదయం (9 గంటల నుంచి 11.30 గంటల వరకు), మధ్యాహ్నం (2 గంటల నుంచి 4.30 గంటల వరకు) జరిగే పరీక్షలను సమన్వయం చేసుకుంటూ కేంద్రాల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోనున్నారు. రెండు కేంద్రాల్లో కలిపి రోజూ 360 మంది పరీక్షలు రాయనున్నారు. ఇలా 19 రోజుల పాటు 6,840 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరుకానున్నారు.

# గిరిబిడ్డలకు చదువులు దూరం..!

## పది రోజులుగా సీఆర్‌టీల సమ్మె

ఏటూరునాగారం: గిరిజన బిడ్డలు నష్టపోతున్నా.. గిరిజన సంక్షేమ శాఖ అధికారులకు పట్టడం లేదు. గత పది రోజులుగా పాఠాలు బోధించే పంతుళ్లు తమ దీర్ఘకాలిక సమస్యల పరిష్కారాన్ని కోరుతూ రోడ్డెక్కారు. ఐటీడీఏ పీవో, ఉన్నతాధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. ప్రస్తుతం వార్షిక పరీక్షలు సమీపిస్తున్న సమయం, పాఠ్యాంశాల బోధన పూర్తి చేసి పునశ్చరణ తరగతులు నిర్వహించాల్సిన తరుణమిది. ఇలాంటి పరిస్థితుల్లో ఉపాధ్యాయులంతా బోధన మానేసి సమ్మె చేస్తుండటం విద్యార్థుల భవిష్యత్తుపై ఆందోళన కలిగిస్తోంది.

**పదో తరగతి ఫలితాలపై ప్రభావం**

ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా 56 ఆశ్రమ ఉన్నత పాఠశాలలు, ఎనిమిది ఆశ్రమ ప్రాథమికోన్నత పాఠశాలలున్నాయి. ఆయా బడుల్లో సుమారు 10 వేల మంది విద్యార్థులు చదువుతున్నారు. 2024-25 విద్యా సంవత్సరానికి గాను పదో తరగతిలో 2,512 విద్యార్థులు అభ్యసిస్తున్నారు. సీఆర్‌టీల సమ్మెతో తల్లిదండ్రులు తమ బిడ్డల భవితవ్యం ఏమవుతుందోనని గుబులు చెందుతున్నారు. వార్షిక పరీక్షల ఫలితాలపై ప్రభావం చూపుతుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆయా విద్యాలయాల్లో 270 మంది సీఆర్‌టీ ఉపాధ్యాయులు వివిధ సబ్జెక్టులు బోధిస్తున్నారు.

# JEE, NEET, నిరుపేద విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసిన: ఎంపీ రవిచంద్ర



వరంగల్ ( వాయిస్ టుడే ) డిసెంబర్ 01: రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర తన అన్నదమ్ములతో కలిసి JEE, NEET మెయిన్స్ పరీక్షలకు సంసిద్ధులవుతున్న నిరుపేద విద్యార్థులకు అవసరమైన పుస్తకాలను వారికీ అందజేసి వారి దాతృత్వాన్ని చాటుకున్నారు.

వరంగల్ చుట్టుపక్కల గ్రామాలకు చెందిన పేద బాలబాలికలు ప్రభుత్వ కాలేజీల్లో చదువుతూ ఇంజనీరింగ్,మెడికల్ సీట్లు సాధించాలనే తపనతో జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్నారనీ గ్రహించి నిరుపేద విద్యార్థులకు అవసరమైన పుస్తకాలను వద్దిరాజు సోదరులు పంపిణీ చేశారు.ఎంపీ రవిచంద్ర తండ్రి నారాయణ 18వ వర్ధంతి వారి స్వగ్రామం మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తిలో బుధవారం నాడు జరిగింది. ఈ సందర్భంగా తమ తండ్రి నారాయణ జ్ఞాపకార్థం ఆయన కుమారులు వద్దిరాజు కిషన్, వద్దిరాజు దేవేందర్,వద్దిరాజు రవిచంద్ర,వద్దిరాజు మోహన్,వద్దిరాజు పెద్ద వెంకటేశ్వర్లు,వద్దిరాజు చిన్న వెంకటేశ్వర్లు విద్యార్థులకు పుస్తకాలు అందజేసి బాగా చదివి ఉన్నతంగా ఎదగాలని విద్యార్థులను ఆశీర్వదించారు. ఈ విద్యార్థులకు మార్గనిర్దేశనం చేస్తున్న వనం మహేందర్,చందా మనోహర్ లను వద్దిరాజు సోదరులు అభినందించారు.

# నూతన సంవత్సర వేడుకల్లో చైర్మన్ జంగా



హనుమకొండ, వాయిస్ టుడే: నూతన సంవత్సరం సందర్భంగా కాజీపేట టేకులగూడెం లో జంగా రాఘవరెడ్డి స్వగృహంలో జరిగిన వేడుకల్లో రాష్ట్ర ఆయిల్ సీడ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ జంగా రాఘవరెడ్డి పాల్గొన్నారు. కాంగ్రెస్ నాయకుడు సందెల విజయ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన నూతన సంవత్సర కార్యక్రమంలో జంగా రాఘవరెడ్డి దంపతులు హాజరై కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా రాఘవరెడ్డి తన అభిమానులకు, ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావుల విద్యాసాగర్, ఇమ్మడి బాబు, కాసర్ల నాగేష్, సత్యవరం మధుకర్, గంగుల రాజి రెడ్డి, చిన్న, మహిళా నాయకురాలు మద్దెల శోభారాణి, అర్చన, ప్రగతి, ఇమ్మడి నాగరాజు, సురేందర్, దేవర రమేష్, శివాజీ, సాయిరాజ్, మాచర్ల శేఖర్, సమ్మయ్య, ఇమ్రాన్, ప్రేమ్, మాస్, ప్రశాంత్, అఖిల్ పాల్గొన్నారు.




# ప్రజాపాలన లో సర్వమతాలకు సమాదరణ

**అల్ఫా ఓమెగా నూతన సంవత్సర వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే నాయిని**

హనుమకొండ, వాయిస్ టుడే: కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వ పాలనతో అన్ని మతాలకు సమాన ఆదరణ ఉంటుందని వరంగల్ పశ్చిమనియోజకవర్గ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి స్పష్టం చేశారు. నూతన సంవత్సరం సందర్భంగా కాజీపేటలోని అల్ఫా ఓమెగా మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో ఎమ్మెల్యే నాయిని పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అందరూ వారి భావాల మేరకు స్వేచ్ఛగా జీవించేలా సెక్యులర్ కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. లోక కళ్యాణం కోసం అందరూ కూడా సుఖంగా ఉండాలని ఏసు ప్రభువు కీర్తనలు ప్రవచనలు ఆలోచనలతో ముందుకు పోవాలన్నారు. త్యాగానికి మారుపేరుగా సమాజంలో క్షమాగుణం గుణం ఉండాలని ఏసు ప్రభువు సందేశాన్ని అనుసరించాలన్నారు. ప్రభుత్వం ఏర్పడి ఏడాది పూర్తైన సందర్భంగా ప్రజా పాలన ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. రైతులు పాడి పంటలతో ఆయు ఆరోగ్యాలతో సుఖ సంతోషాలతో సస్యశ్యామలంగా ఉండాలని ఏసు ఆశీస్సుల కోసం అంతా ప్రార్థించాలన్నారు. ఈ కార్యక్రమంలో అల్ఫా ఒమేగా చర్చి ఫాదర్ బిషప్ జాన్ మార్కండేయ, రోజ్ మేరీ, నిఖిల్ జాన్, దీవెన కుమారి, స్థానిక డివిజన్ కార్పొరేటర్ విజయ శ్రీ రాజాలి, 62 వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఎం.వీ రాజు సమతా, మొహమ్మద్ అంకుస్, ఏఐసీసీ నాయకులు పులి అనిల్, తబ్బు, అస్గర్, నాగరాజు, అల్ఫా ఒమేగా మినిస్ట్రీస్ పాస్టర్స్ పాల్గొన్నారు.



# రాష్ట్ర మంత్రులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

వాయిస్ టుడే/యాదగిరిగుట్ట:2025 నూతన సంవత్సరం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి వర్యులు కోమటిరెడ్డి వెంకట రెడ్డిని, బీసీ సంక్షేమ మరియు రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ని,శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి గారిని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మర్యాదపూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలపడం జరిగింది.

# విద్యుత్తు ఉప కేంద్రాలకు నిధులు మంజూరు

కీర్తినగర్‌కాలనీ(గీసుకొండ): గీసుకొండ మండలంలో నెలకొన్న లోవోల్టేజీ సమస్య త్వరలో పరిష్కారం కానుంది. రాష్ట్ర ప్రభుత్వం మండలానికి (33/11) మూడు విద్యుత్తు ఉప కేంద్రాల ఏర్పాటుకు రూ.8.32 కోట్లను మంజూరు చేయడంతో ఇన్నాళ్లు పడిన కష్టాలు దూరం కానున్నాయి. మండల పరిధి 15వ డివిజన్ పరిధిలోని మొగిలిచెర్ల, గొర్రెకుంటతో పాటు విశ్వనాథపురం గ్రామాల్లో సబ్ స్టేషన్లు నిర్మించనున్నారు. ఉప కేంద్రాల నిర్మాణానికి కావాల్సిన భూముల కోసం రెవెన్యూ అధికారులు ఇప్పటికే సర్వే పూర్తి చేశారు. మొగిలిచెర్లలో చేపట్టనున్న ఉప కేంద్రానికి రూ.3.50 కోట్లు గొర్రెకుంటలో నిర్మాణానికి రూ.2.79 కోట్లు, విశ్వనాథపురం గ్రామంలో నిర్మించనున్న ఉప కేంద్రానికి రూ.2.03 కోట్లను ప్రభుత్వం మంజూరు చేసింది. మూడు ఉప కేంద్రాలు నిర్మించే స్థలాలతో పాటు సభాస్థలిని స్థానిక ఎమ్మెల్యే ప్రకాశ్‌రెడ్డి సంబంధిత అధికారులతో కలిసి బుధవారం సాయంత్రం సందర్శించారు. ఈ నెల 5న ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క ముఖ్య అతిథిగా హాజరై మొగిలిచెర్ల వద్ద పనులు ప్రారంభించనున్నట్లు ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి తెలిపారు. ఎన్‌పీడీసీఎల్ ఆపరేషన్ వరంగల్ డీఈ మల్లికార్జున్‌రావు, డీఈ జాటోతు ఆర్జీ, ఆపరేషన్ డీఈ కిషోర్, గొర్రెకుంట ఏఈ దిలీప్‌కుమార్, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కొండేటి కొమురారెడ్డి, పరకాల నియోజకవర్గ అధికార ప్రతినిధి చాడ కొమురారెడ్డి, నాయకులు వీరగోని రాజ్‌కుమార్, ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.